జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 15 మార్చి 2026 | సంపుటి: 19 | 01 | పేజీలు: 17 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

**డిజిటల్ ఎకానమీకి సాంకేతిక సహకారం**

**మంత్రి శ్రీధర్ బాబుతో టాంజానియా బృందం భేటీ**

హైదరాబాద్,మార్చి14(ప్రజాజ్యోతి): టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్

మిగతా1 2లో..

## శబరిమలలో మహిళలకు ప్రవేశం

**50ఏళ్ల లోపు వారికి అనుమతి కుదరదు**

**సుప్రీంకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం**

తిరువనంతపురం,మార్చి14(ప్రజాజ్యోతి): 50 ఏళ్లలోపు మహిళల్ని శబరిమల ఆలయంలోకి అనుమతించే అంశంపై కేరళలోని

మిగతా 2లో..



# జలసంధిని దాటి..

## భారత్‌కు మరో రెండు ఎల్పీజీ నౌకలు

- హర్మూజ్ దాటి భారత్ వైపు రాక
- ఇరాన్ సహకారంతో సురక్షితంగా ముందుకు
- పెట్రోల్, డీజిల్‌లకు కొరత లేదు
- బాటిళ్లలో వాటిని సరఫరా చేస్తే కఠినచర్యలు
- తమిళనాడు ఘటనలో డీలర్‌షిప్ రద్దుచేసిన కేంద్రం
- ఇంధన సరఫరాలపై పెట్రోలియంశాఖ కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,మార్చి14(ప్రజాజ్యోతి): భారత్ మరో విజయం సాధించింది. గల్ఫ్ నుంచి రెండు ఇంధన నౌకలను అత్యంత సురక్షితంగా దేశానికి చేరుకునేలా చేసింది. హర్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది. 'శివాలిక్', 'నందాదేవి' పేరు గల నౌకలు గుజరాత్‌లోని

మిగతా 2లో..

## మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం

- ఎయిర్ స్పేస్ మూసివేతతో ఇక్కట్లు
- 13 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు

హైదరాబాద్,మార్చి14(ప్రజాజ్యోతి): మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మన హైదరాబాద్ ప్రయాణికులపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో 13 అంతర్జాతీయ సర్వీసులు రద్దు అయ్యాయి. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన పలు అంతర్జాతీయ విమానాలు శనివారం

మిగతా 2లో..

## బీఆర్ఎస్‌లో చేరే యోచనలో

# జీవన్ రెడ్డి!?



### త్వరలో జీవన్ రెడ్డి అధికారిక ప్రకటన!!

### కేసీఆర్‌తో భేటీకి రంగం సిద్ధం

### కాంగ్రెస్ బుజ్జగింపులు విఫలం

హైదరాబాద్,మార్చి14(ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పార్టీ మారే అవకాశం కనిపిస్తోంది. జగిత్యాల కాంగ్రెస్ రాజకీయాల్లో జీవన్ రెడ్డికి, ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు మధ్య ఎప్పటి నుంచో పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే వైరం ఉంది. గత ఎన్నికల్లో సంజయ్ కుమార్ బీఆర్ఎస్ నుంచి గెలవగా, జీవన్ రెడ్డి ఓటమి పాలయ్యారు. అయితే, అనూహ్యంగా సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరడం, ఆయనకు ప్రభుత్వం , పార్టీలో ప్రాధాన్యత పెరగడం జీవన్ రెడ్డికి మింగుడుపడటం లేదు. తనను సంప్రదించకుండానే బద్ధ శత్రువును పార్టీలోకి తీసుకోవడం తనను అవమానించడమేనని ఆయన భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన

మిగతా 12లో..



## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

**తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం**

**కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు**

న్యూఢిల్లీ,మార్చి14(ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని కోరినట్లు మంత్రి సీతక్క తెలిపారు.

మిగతా 12లో..

## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

**అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి**

హైదరాబాద్,మార్చి14(ప్రజాజ్యోతి): తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ

మిగతా 12లో..



## హరీష్ రావును కలిసిన శారదాపీఠం ఉత్తరాధికారి

హైదరాబాద్,మార్చి14(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని హరీశ్‌రావు

మిగతా 12లో..



## ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

- రైతులు దండిగా ఆయిల్ పామ్ సాగు చేయాలి
- నర్మెట్ట ఆయిల్ పామ్ సందర్శించిన మంత్రులు
- 22న సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తునాం
- వెల్లడించిన తుమ్మల నాగేశ్వర రావు

సిద్దిపేట,మార్చి14(ప్రజాజ్యోతి): రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని

మిగతా 12లో..

## తెలంగాణలో

# గ్యాస్ కొరత లేదు

**కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు**

### సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం

### ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష

### ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన



హైదరాబాద్,మార్చి14(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన

మిగతా 2లో..

## అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

**అవసరాలను ఎదుర్కొనే సత్తా ఉందన్న భట్టి**

హైదరాబాద్,మార్చి14(ప్రజాజ్యోతి): తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు విద్యుత్

మిగతా 12లో..

## 17న రవాణాశాఖ మొబిలిటీ సమ్మిట్

హైదరాబాద్,మార్చి14(ప్రజాజ్యోతి): రవాణా రంగం అభివృద్ధి, విద్యుత్ వాహనాలు తదితర అంశాలపై చర్చించేందుకు హైదరాబాద్ కేంద్రంగా నేషనల్ మొబిలిటీ సమ్మిట్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించి రవాణా శాఖ కమిషనర్, ఇతర కీలక అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 12లో..

## బండి సంజయ్ అంజన్న

# ఆశీర్వాద యాత్ర

**కరీంనగర్ మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు**

**స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక**

**రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి**

**కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ**



కరీంనగర్,మార్చి14(ప్రజాజ్యోతి): కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా

మిగతా 2లో..

# సంపాదకీయం

## అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్దానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉయిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మోహ మాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది.

మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్నీ విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు



మొదటిపేజీ తరువాయి..

అవసరం లేదని.. అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ లు ఉన్నారు. 1.3 కోట్ల డోమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్, సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు. గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, సామాన్యుడి వంటింట్లో మంట ఆరిపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.

# టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది. టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'వీ హబ్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర



మొదటిపేజీ తరువాయి..

బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷-లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభ మైందని ధ్వజమెత్తారు. హిందు దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చిగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# శబరిమలలో మహిళలకు ప్రవేశం

మొదటిపేజీ తరువాయి..

ఎల్డీఎఫ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల్ని ఆలయంలోకి అనుమతించకూడదని నిర్ణయించింది. ఈ మేరకు కేరళం సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో దీనిపై ఆమోదం లభించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. భక్తుల మనోభావాలు, ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాల్ని దృష్టిలో ఉంచుకుని, వాటిని కాపాడాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, త్వరలోనే కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాజకీయ కోణంలోనే ఎల్డీఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్) ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. శబరిమల ఆలయంలోకి వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ప్రవేశం కల్పించాలని కొన్నేళ్లక్రితం ఆందోళనలు చెలరేగాయి. అయితే, ఈ నిర్ణయాన్ని శబరిమల ఆలయ యాజమాన్య బాధ్యతలు చూసే ట్రావెన్‌కోర్ దేవస్తాన బోర్డు వ్యతిరేకించింది. ఎప్పటినుంచో ఉన్న సంప్రదాయం ప్రకారం.. మహిళలకు మెనుస్ట్రువల్ సైకిల్ ఉండే పదేళ్ల వయసు నుంచి 50 ఏళ్ల వయసు మహిళల్ని ఆలయంలోకి అనుమతించబోమని తెలిపింది. ఈ నిర్ణయాన్ని 2018లో ప్రభుత్వం వ్యతిరేకించింది. అన్ని వయసుల వారికి ఆలయ ప్రవేశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం అందరు మహిళలు ఆలయంలోకి వెళ్లొచ్చని తెలిపింది. అయితే, ఇప్పుడు ఈ నిర్ణయాన్ని ఎల్డీఎఫ్ ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. పాత సంప్రదాయాల ప్రకారమే 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై నిషేధం విధిస్తామని కోర్టుకు తెలిపింది. ఈ అంశంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటో చెప్పేందుకు తుది గడువు కావడంతో తాజా నిర్ణయాన్ని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ అంశంపై వచ్చే నెల 7 నుంచి సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి. మరోవైపు ప్రభుత్వం యూటర్న్ తీసుకోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఇంతకాలం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడిన వారిపై నమోదైన కేసుల సంగతేంటని ప్రశ్నిస్తున్నాయి. ఈ నిరసనలకు సంబంధించి నమోదైన కేసుల్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

# మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం

మొదటిపేజీ తరువాయి..

రద్దు అయ్యాయి. మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో ప్రయాణికుల భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు. మిడిల్ ఈస్ట్ దేశాల్లో యుద్ధ వాతావరణం కారణంగా ఆయా దేశాల ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేశారు. ఇరాన్ - ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న దాడులు, ప్రతిదాడుల వల్ల అంతర్జాతీయ ఎయిర్ ట్రాఫిక్ పూర్తిగా ప్రభావితమైంది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విమానయాన సంస్థలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాయి. ప్రధానంగా ఈ దేశాలకు వెళ్లాల్సిన విమానాలు నిలిచిపోయాయి. యూఏఈ, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా, ఇరాన్, ఇజ్రాయిల్ విమానాలు రద్దు అయ్యాయి. విమానాల రద్దుతో ఎయిర్‌పోర్ట్‌లో వేచి ఉన్న ప్రయాణికులకు అధికారులు కొన్ని కీలక సూచనలు చేశారు. ప్రయాణికులు మీ విమానానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి సంబంధిత ఎయిర్‌లైన్స్ అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలని తెలిపారు. టికెట్ రీ-బుకింగ్ లేదా రీ-రూటింగ్ కోసం ఎయిర్‌లైన్ ప్రతినిధులతో మాట్లాడాలని అన్నారు. మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతున్నాయని... ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందే తమ విమాన సమయాలను ఒకసారి సరిచూసుకోవాలని అధికారులు సూచించారు.



# జలసంధిని దాటి..

మొదటిపేజీ తరువాయి..

ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌కుమార్ సిన్హా వెల్లడించారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందన్నారు. గల్ఫ్‌లో ఉన్న భారతీయ నౌకలు క్షేమంగానే ఉన్నాయని, వాటిలో ఉన్న భారత సిబ్బందికి ఎలాంటి సమస్యలు లేవని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. హర్మూజ్ జలసంధిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపింది. భారత నావికుల కుటుంబసభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని వెల్లడించింది. దేశంలో ఎల్పీజీ సరఫరాపై ఆందోళన వ్యక్తమవుతోన్న సమయంలో తాజా పరిణామం ఊరట కలిగించే అంశం. గృహవినియోగ సిలిండర్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అవసరం లేకున్నా చాలామంది బుకింగ్ చేస్తున్నారని తెలిపింది. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలను కోరామని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొంది. దేశంలో గ్యాస్, ఎల్పీజీ లభ్యతపై ఆందోళనలు నెలకొన్నవేళ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పెట్రోలియం శాఖ అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లను ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో ప్రస్తుతానికి ఇబ్బందులు లేవు. అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్, బిహార్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో వాణిజ్య సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసే వారిపై దాడులు చేస్తున్నాం. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిలిండర్ బుక్ అవడం లేదని చాలామంది ఫిర్యాదు చేస్తున్నారు. బుకింగ్‌కు గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉందని పెట్రోలియం శాఖ అధికారులు పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారానికి తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముందు జాగ్రత్తగా పెట్రోల్ , డీజిల్ ను.. సీసాలు, డబ్బాలు లాంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీచేసింది. అదే సమయంలో దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియోగదారుడికి లూజ్ కంటైనర్‌లో పెట్రోల్ పోసిన విషయం తమ దృష్టికి వచ్చిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడంవల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదని భరోసా ఇచ్చింది. కంగారు పడి కొనుగోళ్లకు దిగవద్దని ప్రజలకు సూచించింది. సాధారణ కంటెయినర్‌లలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించింది. ఇక గృహవినియోగ ఎల్పీజీ సిలిండర్‌ల విషయంలో నెలకొన్న భయాందోళనలపై ఇటీవల మార్కెటింగ్ ఆయిల్ రిఫైనరీ విభాగం జాయింట్ సెక్రెటరీ కూడా స్పందించారు. ఎల్పీజీ డెలివరీల్లో ఎలాంటి ఆటంకాలు లేవని అన్నారు. గ్యాస్ ఉత్పత్తిని భారతీయ రిఫైనరీలు 30 శాతం మేర పెంచాయని అన్నారు. గృహ వినియోగదారులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ జాగ్రత్త తీసుకున్నట్టు తెలిపారు. ఇక కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించిన వ్యవహారాల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు బదిలీ చేసింది.



### 7వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం పాల్గొన్న

## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు




**ఖానాపూర్ మార్చ్ 14 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని ఏడవ వార్డులో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు దీనికి జిల్లా అదండపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ పాల్గొన్నారు. 7వ వార్డ్ పద్మావతి నగర్‌లో కౌన్సిలర్ నిమ్మల రమేష్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటికొరత లేకుండా చూడాలని అన్నారు అనంతరం 7వ వార్డ్‌లో మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ తోట సత్యం, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, కౌన్సిలర్ సాజిదా బేగం జమాల్ కురిసి, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, నాయకులు రాం భీమన్న లింగాల రాములు, నడిమెట్ల సురేష్,నయీం, అంకార్ అశోక్, జూని, జాబీర్, ఐకెపి ఆర్పి వరలక్ష్మి, వివో లీడర్ ఆయిట్ల లక్ష్మి, ఆకుల భూలక్ష్మి, వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్ ధనలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది సురేందర్, శంకర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. కొత్త అదనపు కలెక్టర్ ఖానాపూర్ విచ్చేసిన సందర్భంగా కౌన్సిలర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## క్రీడాకారునికి ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల విరాళం



**ఖానాపూర్ మార్చు 14(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని సింగపూర్ గ్రామానికి చెందిన క్రీడాకారిణి కార్మూరి నాగలక్ష్మికి ప్రోత్సాహం కింద మస్కాపూర్ ఖానాపూర్ 1997 98 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు 7వెల 500రూపాయలు బహూకరించారు క్రీడల్లో లక్ష్మీ అంచలంచలుగా ఎదిగి ఈ ప్రాంతానికి వన్నె తేవాలని ఎస్ఎస్సి మిత్రులు గుండేటి గణేష్ నువ్వుల రాజేందర్ బిసి రమేష్ మహేశ్వర్ గౌడ్ తదితరులు అన్నారు.

## ఆశా వర్కర్ల శాశ్వత వేతనానికి అసెంబ్లీలో చర్చించాలి

### ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆత్మ చైర్మన్ సత్యంకు వినతి పత్రం సమర్పణ



**చెప్పమ్మా ఖానాపూర్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి) :** గత అనేక సంవత్సరాలుగా చాలా వేతనాలతో కాలం గడుపుతున్న ఆశావర్లకు శాశ్వత వేతనాల కొరకు రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని వర్కర్ల సంఘం కోరింది ఈ మేరకు ఖానాపూర్ ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం కు వినతి పత్రం శనివారం సమర్పించారు గత ప్రతివతంలో అనేకమార్లు ధర్నాలు రాస్తారోకాలు నిరసన కార్యక్రమాలు చేసినప్పటికీ తమకు నిలకడైన వేతనం అందించక సమస్యలు తీర్చలేక పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం స్వాశ్వతంగా ప్రతి నెల నెల 18 వెల వేతనం అందించాలని వినతి పత్రంలో కోరారు వినతి పత్రంలో పేర్కొన్న అన్ని సమస్యలను డిమాండ్లను ఎమ్మెల్యేకు వినతిస్తామని ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం అన్నారు రాష్ట్ర ఆశ వర్కర్స్ కోశాధికారి గంగమని డివిజన్ అధ్యక్షురాలు అనసూయతో పాటు పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బీజేపీ లీగల్ సెల్ సభ్యులు మట్టేరి రాజశేఖర్

### - ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ఖానాపూర్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో బీజేపీ లీగల్ సెల్ ఖానాపూర్ నియోజకవర్గ సభ్యులు న్యాయవాది మట్టేరి రాజశేఖర్ మరో న్యాయవాది షైక్ ఖదిర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ న్యాయవాది రాజురా సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన న్యాయవాది మట్టేరి రాజశేఖర్ మాట్లాడుతూ ఖానాపూర్‌లో కోర్టు భవనం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అలాగే జెఎఫ్‌సీఎం కోర్టుకు చాలా కాలంగా మేజిస్ట్రేట్ లేకపోవడంతో ఇంచార్జ్ మేజిస్ట్రేట్ తో వారంకు ఒక సారి శుక్రవారం మాత్రమే కోర్టు నడుస్తోందని తెలిపారు.

దీనివల్ల న్యాయవాదులు కక్షిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు స్పందించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రభుత్వ న్యాయ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ షబ్బీర్ పాషా, ఏజీపీ ఆసిఫ్ అలీ, హైకోర్టు న్యాయవాది పొలంపల్లి రాజు, న్యాయవాదులు బాశెట్టి శివకుమార్, బక్కశెట్టి కిషోర్, షేఖ్ అంజర్, షేఖ్ ఖదీర్, రాచమల్ల అశోక్, భూమి రవి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యను

# అసెంబ్లీలో ప్రస్తావిస్తా - ఎమ్మెల్యే

**గ్రీన్ ఛానల్ ద్వారానే పంచాయతీ వర్కర్లకు వేతనాలు చెల్లించాలి**



**నేరడిగొండ మార్చి 14( ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను చర్చించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించి అసెంబ్లీ సమావేశంలో ఖచ్చితంగా కార్మికుల ప్రస్తావన తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పంచాయతీ నిధుల ద్వారా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం మార్చి2వ తేదీన ఇచ్చిన సర్క్యులర్ ను రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి ఉద్యోగ భద్రత కల్పించాలని సిబ్బంది 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా జీవో నెం.51 సవరణ మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు కోరుతూ తీర్మానం చేయాలని, ఆన్లైన్లో నమోదు కానీ కార్మికుల పేర్లను తక్షణమే నమోదు చేయాలి కారోబార్ బిల్ కలెక్టర్ల స్పెషల్ స్టేటస్ కల్పించాలి నూతనంగా ఎన్నికైన సర్పంచుల వేధింపులు, కార్మికుల తొలగింపులపైన చర్యలు చేపట్టాలని, బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు కోరేటివి కొంతమ్మ కోరికలు కావు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని సౌకర్యం కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానం వల్ల గ్రామాల్లో అనేక పనులు చేయిస్తున్నారు. కావున సమస్యలను పరిష్కరించాలని రోజుల్లో ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి సుంచు రవి, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బాక రాము అంజయ్య,అశక్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు పోశెట్టి రాకేష్, గంగన్న, రాజేశ్వర్, గంగయ్య, లాస్మన్న, వర్ణ, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అంకాపూర్‌ను తలపిస్తున్న కుప్టి కుమారి

### జొన్న పంటను గ్రామములోనే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్





**నేరడిగొండ మార్చి 14( ప్రజాజ్యోతి) :** పంట చేనుల సంగతి దేవుడే ఎరుగు త్రాగడానికి మంచినీళ్లు లేక తంటాలు పడుతున్న మండు వేసవి కాలం ఎన్నో గ్రామాలు నీళ్లు లేక అల్లాడుతున్న వైనం ఇట్లాంటి కాలంలో మండు వేసవిలో సైతం నిండుకుండలా ఆ ఊరంతట జలసిరులు ఆకు పచ్చని పంటలతో పచ్చ తోరణాలు అల్లుకున్న ఊరు సయ్యాద్రి పర్వత శ్రేణుల్లో చుట్టుపక్కల ఆకు పచ్చని అడవి కుడి ఎడమల దిక్కున కడెం వాగు నదులు ఆ ఊరు ప్రత్యేకత ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుప్టి కుమారి గ్రామమది నేషనల్ హైవే నుంచి వెళ్తున్న ప్రయాణికులకు కుప్టి కుమారి గ్రామం రాగానే ఇక్కడి పంటలను చూసి నిజామాబాద్ జిల్లా అంకాపూర్ ను చూసినట్టు ఉంది అని అంటున్నారు. చాలా గ్రామాల్లో తాగడానికి నీళ్లు లేక తన్లాడుతుంటే కుమారి, గ్రామ వ్యవసాయ క్లస్టర్ లో కుప్టి,గాజిలి, తర్ణం,గాంధారి, కుమారి,ముల్కల్ పాడ్,రాయపూర్ గ్రామాలలో జలసిరులతో ఆకుపచ్చని పంటలతో రైతుల చేతినిండా పనితో ఆ ఊరు అలారారుతుంది. దాదాపు 1000 ఎకరాల్లో జొన్న పంట 200 ఎకరాల్లో మొక్కజొన్న పంట మరో 100 ఎకరాలు శనగ పంటకు నియోజకవర్గంలోని ఎక్కడ లేనంత రబ్బీ పంటలు సాగు చేస్తూ ఆ గ్రామం ఆదర్శంగా నిలుస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా జలసిరులు ఊరికి పైన చెరువు ఊరి చుట్టుపక్కల వాగులు ఎక్కడ బోర్ వేసిన 30 నుంచి 50 ఫీట్లలోనే నీరు పుష్కలంగా ఉండడంతో పంట సిరులు ఆ ఊర్లో కాస్తున్నాయి. కానీ ప్రభుత్వం పంటలకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ ఊరుకున్న ప్రత్యేక పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని పెద్ద మొత్తంలో రబ్బీ పంటలు ముఖ్యంగా జొన్న పంటను సాగు చేస్తున్నందున అక్కడ కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేసి ఆ గ్రామ రైతుల ఇబ్బందులను తీర్చాలని పలువురు గ్రామస్తులు (ప్రజా జ్యోతి ప్రతినిధి) ద్వారా గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

### ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పిస్తూ

## రాష్ట్ర ప్రభుత్వం బిబి జీవో విడుదలచేయాలి



**మంచిర్యాల, 14, మార్చి (ప్రజా జ్యోతి) :** ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని మంచిర్యాల జిల్లా బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీ జనాభా ఉంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీల శాతం కేవలం 9 శాతం మాత్రమే ఓ పక్క మా జనాభా ఎంతో మా వాటా అంత కావాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ మా వాటా ఇవ్వకపోగా మండల కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఏ ప్రభుత్వం. కనీసం ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే నిరుద్యోగ బిసి యువతకు అవకాశాలు కల్పించిన వారు అవుతారన్నారు. ఎలాగూ ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తలేరని, కనీసం ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలోనైన 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి బీసీ యువతకు న్యాయం చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో నిరుద్యోగ యువతతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, శాఖ పూరి బీమ్సేన్, రాజన్న చారి, చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగులకు క్రీడలతో ఉల్లాసం








**మంచిర్యాల, 14, మార్చి (ప్రజాజ్యోతి) :** రెవెన్యూ శాఖ ఉద్యోగులకు క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీ ఉషోదయ పాఠశాల మైదానంలో ఆదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగుల కోసం శనివారం నిర్వహించిన క్రీడా పోటీలకు ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీతో కలిసి పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పని ఒత్తిడి అధికంగా ఉంటుందని అన్నారు. అనేక సందర్భాల్లో నిర్ణీత పని వేళలకు మించి పనిచేయాల్సి వస్తుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో క్రీడా పోటీల నిర్వహణ ఉద్యోగులకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుందని, శారీరక శ్రమ లేకుండా కార్యాలయాల్లో ఎక్కువసేపు పని చేయడం వల్ల చాలా మంది ఉద్యోగులు 40 సంవత్సరాల వయసుకే దీర్ఘకాలిక వ్యాధులకు గురవుతున్నారని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు.

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**పరీక్షా కేంద్రం తనిఖీ :** అనంతరం ఆర్.బి.హెచ్.వి పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో ఏప్రిల్ 16వ తేదీ వరకు పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్--1, 2 పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, ఎస్ఎస్‌సీ ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మిగతా పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో

## జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం “ఇగ్నైట్--2026”

**మంచిర్యాల, 14, మార్చి (ప్రజాజ్యోతి) :** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల (ఓ యు సీ ఈ) మైనింగ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మార్చి 12, 13 లలో రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం “ఇగ్నైట్--2026” విజయవంతంగా ముగిసింది. మైనింగ్ రంగంలో భద్రత మరియు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో విద్యార్థులు రూపొందించిన సాంకేతిక నమూనాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డ్రోన్, ఐఓటీ, కృత్రిమ మేధస్సు (ఎఐ), మెషిన్ లెర్నింగ్ ఆధారంగా రూపొందించిన నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగింపు కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాధవ్, ఐఆర్‌టీఎస్ ముఖ్య అతిథిగా హాజరై మైనింగ్ రంగంలో డిజిటలైజేషన్ అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. మంగు మాట్లాడుతూ, ఇదే ఉస్మానియా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థిగా చదివి, అదే కళాశాలకు ముఖ్య అతిథిగా రావడం సంస్థకు ఎంతో గర్వకారణమని అ న్నారు. బిజీ షెడ్యూల్‌లోనూ సమయం కేటాయించి తన ఆల్మా మేటర్‌ను సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించినందుకు సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న జాధవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రొఫెసర్ శివకుమార్ ఖనిజ రంగంలో భూగర్భ శాస్త్ర ప్రాధాన్యతను వివరించగా, ఇన్చార్జ్ హెడ్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ కార్యక్రమ విజయాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, నిపుణులు విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రమాదపు అంచున ప్రయాణమా?

### - అక్రమ రహదారితో అవస్థలు





**కొమురం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 14 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలంలోని సరెండి కిరిడీ ముఖాసిగూడ వరకు నిర్మించిన రహదారి గుంతలమయంతో ప్రమాదపు అంచులో ప్రయాణము తో అవస్థలు పడుతున్న ప్రయాణికులు ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా అవసరాల నిమిత్తం రహదారులు మంజూరు చేస్తే స్థానిక గుత్తేదారులు తమ లాభ సాటి కోసం రహదారులను నాసిరకం నాణ్యత లోపంతో నిర్మాణం చేపడుతూ ప్రభుత్వ సొమ్మును అప్పనంగా దోచేసుకో వడంతో స్థానిక ప్రయాణికులకు తప్పని తిప్పలు అనుమతులు లేకున్నా కొమురం భీం ప్రాజెక్ట్ కెనాల్ అంచున అక్రమ రహదారి ఏర్పాటు చేయడంతో ప్రజల ప్రాణాలపై పట్టింపు లేక పాయె నాటి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రమాదాలను గుర్తించక పోగా ప్రమాదపు అంచుల్లో ప్రయాణిస్తూ ప్రమాదాలు సంభవించిన సంఘటనలు ఎన్నో ఇప్పటికైనా స్థానిక ప్రభుత్వ అధికారులు ప్రమాదాలను గుర్తించి కెనాల్‌పై నిర్మించిన రహదారికి బదులుగా ఖిరిడీ గ్రామం ఊరిలో నుంచి పాత రహదారి పైన బీటీ రోడ్డు నిర్మించి ప్రజలకు మేలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న స్థానికులు.



## ఆరోగ్యకేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 14 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని సర్పంచ్ అల్లూరు సంపత్ చేతుల మీదుగా ప్రారంభించారు. స్పెషలిస్ట్ వైద్యుల ఆధ్వర్యంలో ఎముకలు, దంతాలు, కంటి, స్త్రీలకు సంబంధించి జనరల్ మెడిసిన్‌కు సైతం వైద్య సేవలను అందించారు. శిబిరానికి వచ్చిన రోగుల వివరాలను ఆన్లైన్ పోర్టల్‌లో వైద్య సిబ్బంది నమోదు చేసారు. వైద్య శిబిరంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖకు చెందిన రమాదేవితో పాటుగా అత్తర్ మోయినుద్దీన్ పర్యవేక్షించారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఈప్రత్యేక వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అరుణశ్రీ, వైద్యాధికారి రాజేష్,డా.అభిలాష్,డా.విక్టర్,డా.ప్రవళిక శంకర్,డా.రాజు, డెమో వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా మల్లన్న స్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం



**జన్నారం, మార్చ్ 14 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం లోని రేండ్లగూడ గ్రామంలో మల్లన్న స్వామి ఆలయ ప్రతిష్టా పన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇటిక్యాల గ్రామానికి చెందిన బీద పండితులు బ్రహ్మశ్రీ గొల్లపల్లి శ్రీధరాచార్యులు, గొల్లపల్లి రామానందచార్యులచే గత మూడు రోజులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శనివా రం రోజున విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ ఆలయ ప్రతి ష్టాపన కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణా నికి భూమి, ఆర్థిక సహాయం అందజేసిన దాతలను ఆలయ కమిటీ మరియు రితీష్ రాథోడ్ ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రతిష్టాపన మహోత్సవ సందర్భంగా వచ్చిన భక్తు లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తొలి రోజు ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్ష

**శాయంపేట మార్చి 14 (ప్రజా జ్యోతి) :** మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు విద్యార్థులు భారీగా హాజరయ్యారు. ఈ మేరకు మండలంలో పరీక్ష కేంద్రాలు రెండు ఉండగా ఎం జె పి (బాలుర) 184 మంది గర్ల్స్ హై స్కూల్లో 140 మంది మొత్తం విద్యార్థులు 324 మంది పరీక్షలు రాశారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరీక్ష ప్రారంభానికి ముందు విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి అనంతరం కేంద్రాల్లోకి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. అధికారుల పర్యవేక్షణలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడంతో తొలి రోజు పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా ముగిశాయి. అధికారులు పరీక్షల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారు.

## నర్సంపేట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ఎజెండా

**- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్**



**నర్సంపేట మార్చి14 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట 20వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్, స్థానిక వార్డు కౌన్సిలర్ గొర్రెమూజు రోజా రాజు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో 20వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను, పారిశుధ్యం,వీధి దీపాలు,మెరుగైన రోడ్లను, డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించారు. మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి పట్టణ రూపురేఖలను మారుస్తామన్నారు. వార్డు కౌన్సిలర్స్ మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ ఎలుకటి విజయ్, 17వ కౌన్సిలర్ అయూబ్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు బైరి మురళి, బైరి కృష్ణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు





**వరంగల్, మార్చి 14 (ప్రజాజ్యోతి) :** పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శనివారం వరంగల్ నగరంలోని కరిమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆర్డీఓ సుమా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అలాగే శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఇతర అవసరమైన సదుపాయాలు తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షల నిర్వహణలో నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు - విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి

**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో పంటల పరిస్థితి, సాగునీటి అందుబాటు, విద్యుత్ సరఫరా అంశాలపై శనివారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి పారుదల, ఎన్పీడీసీఎల్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జిల్లాలో సాగులో ఉన్న పంటల స్థితిగతులను వివరంగా చర్చించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు తగిన విధంగా సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి వనరులు, నీటి వినియోగ నిర్వహణ ప్రణాళికలను సిద్ధం చేసి అందించాలని, ఆయకట్టుల పరిధి, కాలువల సామర్థ్యం వంటి వివరాలను సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరంగా అందించాల్సిందిగా ఎన్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలన్నారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు గాను అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, వారానికి రెండు రోజులు తప్పనిసరిగా సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీఏఓ అంబికా సోనీ, నీటిపారుదల ఎస్ఈ సీతారాం, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం

**- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ - విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి**
**- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మార్చి 14, (ప్రజా జ్యోతి) :** పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హనుమకొండ లష్కర్ బజార్లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు కల్పించిన తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన పరిసరాలు, టాయిలెట్ వసతులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ దృష్ట్యా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలి

**పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**నర్సంపేట, మార్చి 14, (ప్రజాజ్యోతి) :** పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకొని, పరీక్షా కేంద్రంలో కల్పించిన కనీస మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.పరీక్షల పర్యవేక్షణకు నియమించిన సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పరీక్షా కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను లోపలికి అనుమతించవద్దని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది, వైద్య శిబిర సిబ్బందితో సహా ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీల సందర్భంగా కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమం

**మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్**




**నర్సంపేట మార్చి 14 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్,ఫిల్టర్ బెడ్,పట్టణం ప్రకృతి వనంను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ ఛైర్మన్ గంధం నరేందర్ గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్స్ 4వ వార్డు బీరం భరత్ రెడ్డి,22వ వార్డు బాణాల ప్రసన్న శ్రీనివాస్,17వ వార్డు అయూబ్ ఖాన్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ పట్టణ ప్రకృతి వనాల ద్వారా పట్టణాల్లో కాలుష్యాన్ని తగ్గించి, ప్రజలకు స్వచ్ఛమైన గాలిని, ఆహ్లాదకరమైన వాతావర ణాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. వీధి కుక్కలు, వాటి పిల్లల జనాభాను శాస్త్రీయంగా నియంత్రించడానికి రేబీస్ వ్యాధిని అరికట్ట డానికి యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ను త్వరలో నర్సంపేట పట్టణంలో ప్రారంభించబోతున్నాము అని.జంతువులకు స్టెరిలైజేషన్ యాంటీ-రేబీస్ టీకాలు వేసి, తిరిగి అదే ప్రాంతంలో వదిలేయడం జరుగుతుందనీ. తద్వారా జంతువుల సంక్షేమానికి, మానవ-జంతు సంఘర్షణలను తగ్గించడానికి ఉత్తమ మార్గం అని అన్నారు.వేసవి కాలంలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలందరికీ తాగునీరు అందించడానికి మున్సిపల్ యంత్రంగంతో తగిన చర్యలు తీసుకుంటున్నాము అని.. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందుగానే ప్రణాళికలు రూపొందిస్తున్నాం అని తెలిపారు.

## గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు,

# డిమాండ్‌కు అనుగుణంగా లభ్యత

**- గ్యాస్ సరఫరాలో అసత్య ప్రచారాలను నమ్మవద్దు, తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు**
**- జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 14 (ప్రజాజ్యోతి) :** గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, డిమాండ్ కు అనుగుణంగా లభ్యత ఉందని, గ్యాస్ సరఫరాలో అసత్య ప్రచారాలను నమ్మవద్దు, తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరాపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా స్థాయి గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం (12) గ్యాస్ ఏజెన్సీల పరిధిలో లక్షా అరవై వేల గ్యాస్ కనెక్షన్లు కలవని, డిమాండ్‌కు అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్ సిలిండర్లు నిల్వలో సిద్ధంగా ఉన్నాయన్నారు. అనవసరంగా ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ప్రజలెవరూ కూడా ఆందోళన చెందవద్దు అని, డిమాండ్‌కు అనుగుణంగా గ్యాస్ లభ్యత ఉందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం గ్యాస్ డీలర్ల వద్ద ఉన్న నిల్వలను గమనిస్తూ ఉండాలని, వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సూచనల ప్రకారం అర్బన్ ప్రాంతాల్లో 25 రోజుల వ్యవధి, అలాగే రూరల్ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధి అనంతరం మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని వివరించారు. అక్రమ గ్యాస్ తరలింపుపై సమాచారం అందించేందుకు గాను కలెక్టరేట్ లో హెల్ప్ లైన్ నంబర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో డెలివరీ బాయ్ కి ఓటీపీ చెప్పి సహకరించాలని, వారి విధులకు ఎవరైనా ఆటంకం కలిగించినట్లయితే, అలాంటి వినియోగదారులపైన కూడా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ఎల్పీజీ వినియోగదారులు తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీల వద్ద, ఆన్లైన్లో కానీ గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్, యాప్‌లో గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద కేవైసీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని, సోషల్ మీడియా, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే తప్పుడు ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి వార్తలను నమ్మవద్దని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రవీందర్, హసీనా బేగం, విక్రమ్, డీఏఓ అంబికా సోనీ, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీడబ్ల్యూఓ కోదండరాములు, ఇతర సంబంధిత అధికారులు, గ్యాస్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్, సభ్యులు, డిస్ట్రిబ్యూటర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుడు

# నరుకుడు సోమయ్యకు ఘన నివాళి



**పర్వతగిరి, మార్చి 14 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది నరుకుడు సోమయ్య మృతిపై గ్రామ పంచాయతీ కార్మికులు, యూనియన్ నాయ కులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమయ్య పార్థివ దేహాన్ని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు పర్వతగిరి మండల అధ్యక్షులు నకిరేకంటి రామచందర్ మాట్లాడుతూ సోమయ్య గ్రామ పంచాయతీ పనుల్లో నిబద్ధతతో పనిచేసిన కార్మికుడని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు రాపాక భాష, కార్యదర్శి చీదురు రజిని బాబు, ప్రధాన కార్యదర్శి ఒగ్గుమల్ల రాజసాగర్, సభ్యులు కొయ్యడ ప్రభాకర్, ఒగ్గు యాకయ్య, పసునూరి మహేందర్, ఈదుల వెంకన్న, కృష్ణంరాజు, పనికిరా ప్రభాకర్, గూడెల్లి కొమురమ్మ, మంజుల, లక్ష్మి, సుగుణమ్మ, మాధవి తదితర గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అందరూ కలిసి సోమయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ సంఘీభావాన్ని తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి మిత్రబృందం ఆర్థిక సహాయం



**హసన్‌పర్తి, మార్చి 14 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామానికి చెందిన మేకల పుల్లయ్య ఇటీవల పనులకు వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు రోడ్డుపై ప్రమాదవశాత్తు కిందపడటంతో కుడికాలు మోకాలి పైభాగంలో విరిగింది. అనంతరం ఆయన హన్మకొండలోని ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో వైద్యం పొందారు. ఈ నేపథ్యంలో వైద్య ఖర్చులకు సహాయంగా పదవ తరగతి 1989--90 విద్యాసంవత్సరం మిత్రబృందం సభ్యులు, పెంబర్తి గ్రామ ప్రజలు, దాతల సహకారంతో సేకరించిన రూ.35,000ను పెంబర్తి గ్రామ సర్పంచ్ తాళ్లపెల్లి కుమారస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమలత చేతుల మీదుగా శనివారం పుల్లయ్య స్వగృహంలో అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎలుకరాజు సదానందం, దండుగుదం రాజుకుమార్, ఆరెల్లీ వెంకటస్వామి, పరమేశ్వర చారి, మట్టేడ యుగంధర్, కందగట్ల శ్రీనివాస్, మేకల రవీందర్, బాలు, చాతల్ల సదానందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనకు ఆర్థిక సహాయం చేసిన మిత్రబృందం సభ్యులు, దాతలకు పుల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్



**హనుమకొండ మార్చి 14 (ప్రజా జ్యోతి) :** వరంగల్‌లోని భద్రకాళి దేవాలయంలో ప్రముఖ సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ శనివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇటీవల ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో తన పాటలతో ప్రేక్షకుల మన్ననలు పొందిన కాసర్ల శ్యామ్ ఇటీవల జాతీయ స్థాయి సినీ గేయ రచయితగా అవార్డు కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను వరంగల్ వాసినని, చిన్నతనం నుంచే భద్రకాళి అమ్మవారి వద్ద ఎక్కువ సమయం గడిపేవాడినని తెలిపారు.తన మిత్రుడు గందె నవీన్ మళ్లీ ఎన్నో పనులు ఉన్నప్పటికీ అమ్మవారి దర్శనం చేసుకోవాలని ఈ రోజు తనను ఆలయానికి తీసుకువచ్చారని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త తోనుపునూరి వీరన్న మరియు భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి శేష వస్త్రాన్ని కాసర్ల శ్యామ్‌కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## కొత్త స్టోన్ క్రషర్ ఏర్పాటు

# సన్నాహాలు మానుకోవాలి

**బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి తుడుం వెంకటేష్**

**శాయంపేట మార్చి 14 ప్రజా జ్యోతి :** మండలంలోని పత్తిపాక గ్రామ శివారులో కొత్తగా స్టోన్ క్రషర్ ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని గ్రామ ప్రధాన కార్యదర్శి తుడుం వెంకటేష్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గ్రామ పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి సాగించే ఈ వినాశకర చర్యలను తక్షణమే ఆపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రామ శివారులో నిర్వహించబడుతున్న స్టోన్ క్రషర్, డాంబర్ ప్లాంట్ వల్ల పత్తిపాక ప్రజలకు నష్టం వాటిల్లిందని నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ తవ్వకాల వల్ల ఒక గుట్ట కనుమరుగై ఆనవాళ్ళులేకుండా పోయిందని గుర్తు చేశారు. విచ్చలవిడి బోర్ బ్లాస్టింగ్స్ వల్ల గ్రామంలోని నివాస గృహాలు భూకంపం వచ్చినట్లు కంపించిపోతున్నాయన్నారు. ఇళ్ల గోడలకు పెద్ద ఎత్తున పగుళ్లు ఏర్పడి కూలిపోయే స్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులకు మించి నిబంధనలకు విరుద్ధంగా గుట్టను అడ్డగోలుగా తవ్వేసి పాతాళాన్ని తలపించేలా లోతుగా తోడేశారు. సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. ఇప్పుడు మరో క్రషర్ ఏర్పటు తో మరోగుట్ట కనుమరుగవటం ఖయమని ఆందోళన చెందారు. ప్రస్తుతం ఉన్న క్రషర్ లో బ్లాస్టింగ్ సమయంలో రాళ్లు ఎగిరి నేరుగా పంట పొలాల్లో పడుతున్నాయని, క్రషర్ నుంచి వచ్చే దుమ్ము, ధూళి వల్ల పంటలు పండక రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారని పేర్కొన్నారు. విపరీతమైన శబ్ద కాలుష్యం, గాలిలో నిండిన ధూళి వల్ల గ్రామస్తులకు ఆరోగ్య సమస్యలు తప్పవని అన్నారు. అయితే "కొత్త క్రషర్ ఏర్పాటును గ్రామ పంచాయతీ పాలకవర్గంలో ఉప సర్పంచ్, 11 మంది వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తుండాన్ని బీఆర్ఎస్ అభినందిస్తోందని అన్నారు. ఈ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఇదే ఐక్యతతో ముందుకుసాగాలని కోరారు. ఎవరైనా నాయకులు లేదా తాజా, మాజీ ప్రజాప్రతినిధులు కొత్త క్రషర్‌కు సహకరించాలనే ఆలోచనలుంటే పునరాలోచించి మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ?ప్రకృతి సంపదైన గుట్టలను రక్షించుకోవడానికి, గ్రామ ఉనికిని కాపాడుకోవడానికి పత్తిపాక ప్రజలంతా ఇదే ఐక్యతతో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్త క్రషర్ ఏర్పాటును అట్టుకోవడానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో న్యాయబద్ధమైన పోరాటం, ప్రత్యక్ష ఆందోళన చేయడానికి ముందువరుసలో ఉంటుందని వెంకటేష్ స్పష్టం చేశారు.

## మోత్కూర్ 10వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

మోత్కూర్ మార్చి 14 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో శనివారం ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ నల్ల మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య హాజరై మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి మున్సిపాలిటీ కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. 99 రోజుల ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తండ్రి మృతిచెందినా పరీక్షకు హాజరైన కుమారుడు

### మోత్కూరులో హృదయవిదారక ఘటన

మోత్కూర్, మార్చి 14 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో హృదయాన్ని కదిలించే సంఘటన చోటుచేసుకుంది. తండ్రి మృతిచెందిన విషాదంలోనూ ఓ విద్యార్థి ధైర్యంగా పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు. మోత్కూరుకు చెందిన కూరెళ్ల ఎల్లయ్య (45) శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు.



ఎల్లయ్య గుండాల మండలం వస్తకొండూరులో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు ఆయన మరణంతో తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో ఆయన కుమారుడు హర్షవర్ధన్ తీవ్ర దుఃఖాన్ని దిగమింగుకుంటూ శనివారం ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు. తండ్రి మరణం వంటి విషాదం ఎదురైనా చదువుపై చూపిన అతని నిబద్ధత, ధైర్యం అందరినీ కదిలించింది. హర్షవర్ధన్ ధైర్యసాహసాన్ని స్థానికులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ ఘటన తెలుసుకున్న పలువురు విద్యార్థికి సానుభూతి తెలుపుతూ, అతని భవిష్యత్తు మంచి స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. తండ్రి మృతితో కుటుంబంలో విషాద వాతావరణం నెలకొంది.

## రేపటి నుంచి ఒంటిపూట బడులు

నిడమానూరు, మార్చి 14(ప్రజాజ్యోతి): తెలంగాణలోని స్కూల్ విద్యార్థులకు తీపి కబురు. ఈనెల 16 నుంచి రాష్ట్రంలో ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు టైమ్ టేబుల్ కూడా వెల్లడించినట్లు నిడమానూరు ఎంఈఓ లావూరి వెంకన్న నాయక్ పేర్కొన్నారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 16వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్కూళ్లు నడవనున్నాయి. అన్ని ప్రైవేటు, గవర్నమెంట్, ఎయిడెడ్ స్కూళ్లు ఈ టైమింగ్స్ పాటించాలని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.అదేవిధంగా తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి రెండో వారం నుంచి సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 8 నుంచే ఎండ తీవ్రత పెరుగుతోంది. ఉదయం 10 గంటల తర్వాత నల్లగొండ జిల్లా సహా వివిధ పలు ప్రాంతాల్లో రహదారులపై జన సంచారం తగ్గుతోంది. ఓ వైపు ఎండ వేడి, మరోవైపు తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఎండ తీవ్రత పెరుగుతున్నందున ఈనెల 16 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం చివరి పని దినమైన ఏప్రిల్ 23వ తేదీ వరకు తరగతులు నిర్వహించుకోవచ్చునని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేస్తాయని అన్నారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలలు కూడా ఖచ్చితంగా ఒంటిపూట పనిచేయాల్సి ఉంటుందని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఎవరికీ మినహాయింపు ఉండదని.. మధ్యాహ్నం తర్వాత స్కూళ్లు తెరిచి ఉండటానికి వీల్లేదని అధికారులు స్పష్టం చేశారు.

ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి.. వేసవి సెలవులపై కూడా తెలంగాణ విద్యా శాఖ కీలక ప్రకటన చేసింది. ఏప్రిల్ 23 స్కూళ్లకు చివరి పని దినం కాగా.. ఏప్రిల్ 24 నుంచి రాష్ట్రంలోని అన్ని గవర్నమెంట్, ప్రైవేటు స్కూళ్లకు ఎండాకాలం సెలవులు ప్రారంభం అవుతాయని తెలిపింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి జూన్ 12న తిరిగి తరగతులు పునఃప్రారంభం కానున్నట్లు విద్యా శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం రంజాన్ మాసం కొనసాగుతుండగా.. ఈనెల 19న రంజాన్ పండగ నిర్వహించుకోనున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని పాఠశాల సమయాల్లో మార్పులు చేస్తూ.. తెలంగాణ విద్యాశాఖ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ, ఎయిడెడ్ ఉర్దూ మీడియం స్కూళ్లలో టైమ్ టేబుల్ మార్చేసింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ స్కూళ్లలో తరగతులు నడుస్తున్నాయి. ఈ టైమ్ టేబుల్ మార్చి 15 వరకు ఉండనుంది. ఆ తర్వాత ఈ స్కూళ్లలోనూ మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు.

# మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలి

**ఆర్థికంగా వారి సొంతకాళ్లపై వారు నిలబడాలి**

**మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తాం**

**మహిళా సంఘాలుగా ఏర్పడితే ప్రభుత్వం ద్వారా రుణాలు ఇస్తాం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ మార్చి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): మహిళలను పురుషులతో సమానంగా, ఆర్థికంగా ఎదిగేలా చురుకుగా తయారు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని సెట్విన్ సంస్థలో కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ పొందిన 116 మంది మహిళలకు కుట్టు మిషన్లను, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఎవరు ఖాళీగా ఉండవద్దని, పట్టుదలతో ఏదో ఒక కోర్సులో శిక్షణ పొంది స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శిక్షణ పొందిన మహిళలు సంఘాలుగా ఏర్పాటయితే వారు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ద్వారా రుణాలు ఇప్పిస్తామని, అలాగే స్కూలు విద్యార్థుల యూనిఫాం కుట్టే పనిని సంఘాలకే అప్పచెబుతామని మంత్రి తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం వద్ద న్యాక్ శిక్షణ సంస్థ ఏర్పాటు చేసి దాని ద్వారా కూడా శిక్షణ ఇస్తున్నామని, 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంలో ఉందని, అలాగే నూతన కలెక్టరేట్ కూడా నిర్మాణంలో ఉందని, ఇవన్నీ పూర్తయితే ఎలక్ట్రిషన్, ప్లంబర్ తదితర కోర్సులలో శిక్షణ పొందిన వారికి ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు. అలాగే నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెట్విన్ శిక్షణ సంస్థ ను రాష్ట్రంలోనే నంబర్ వన్ సంస్థగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సంస్థ ద్వారా ఇప్పటివరకు 27 కోర్సులలో 1250 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్లుగా నియమిస్తామని మంత్రి వెల్లడించారు. నల్గొండ సెట్ విన్ ద్వారా ఇంకా మరిన్ని కోర్సులను ఏర్పాటు చేయాలని, అందరికీ పని



చూయించాలని, మహిళలు ఎప్పుడు చురుకుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పిల్లల చదువు, అభివృద్ధికి మహిళలు ,పురుషులు కలిసి పని చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ త్వరలోనే మూసి ప్రక్షాళన చేపట్టనున్నామని, మూసి వల్ల భూగర్భ జలాలు కలుషితమై నల్గొండ జిల్లాలోని 30 లక్షల మంది ప్రజలు బాధపడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మొదటి దశలో 21 కిలోమీటర్లు, రెండవ దశలో మరో 21 కిలోమీటర్లు మూసి ప్రక్షాళనకు టెండర్లు పిలువైన ఉన్నదని , ప్రభుత్వం చేపట్టిన ఈ మంచి కార్యక్రమానికి ప్రతిపక్షాలు ఎవరు అడ్డుపడవద్దని కోరారు .డిండి ప్రాజెక్టు పై మంత్రి మాట్లాడుతూ గతంలో చెప్పిన ప్రకారం డిండి ప్రాజెక్టు టెండర్లు పిలిచి వెంటనే పనులు ప్రారంభించాలని రాష్ట్ర నీతిపారుదల శాఖ మంత్రి కి ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నాయిపుణ్యాభివృద్ధి ద్వారా స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో గతంలో కేవలం జంట నగరాగాలకు మాత్రమే పరిమితమైన సెట్విన్ ను జిల్లాలకు విస్తరించడం జరిగిందని, ప్రతి సంవత్సరం 25,000 మందికి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఇంట్లో ఖాళీగా ఉండకుండా ఏదో ఒక కోర్సులో శిక్షణ పొందాలని, సెట్విన్ ద్వారా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధి చూసుకోవాలని, స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యులు గారు చేరితే బ్యాంకు నుండి రుణాలు ఇప్పిస్తామని, 10 నుండి 15 మంది ముందుకు వస్తే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కింద సహకారం అందిస్తామని, ప్రభుత్వం ద్వారా యూనిఫార్మ్స్ కుట్టించే అవకాశం తో పాటు, ఇతర ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. రాబోయే కాలంలో ఈవి వాహనాలు, ఆటో



ట్రాలీలకు మంచి డిమాండ్ ఉందని, ఇలాంటివన్నీ నేర్చుకోవాలని, నేర్చుకున్న శిక్షనను వదిలివేయకుండా ఉద్యోగాలు చూసుకోవాలని తెలిపారు. సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కుట్టుమిషన్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, సెట్విన్ ప్రిన్సిపల్ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో వంట నూనె కల్తీ

కోదాడ టౌన్, మార్చి14 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో వంట నూనె కల్తీ వ్యవహారంలో ఫుడ్



సేఫ్టీ అధికారులు కీలక చర్యలు తీసుకున్నారు. గురువారం జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తనిఖీలు నిర్వహించారు. కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, స్టేషన్లో సీజ్ చేసి ఉంచబడినటువంటి వంట నూనెల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంట నూనెను రవాణా చేస్తున్న ఒక ఆటో మరియు ట్యాంకర్ వాహనాన్ని పరిశీలించారు. ట్యాంకర్‌లో ఉన్న నూనె స్వీట్ ఆయిల్ కాకుండా రైస్ బ్రాన్ రిఫైన్డ్ ఆయిల్ అని గుర్తించారు. పోలీసు అధికారుల సమాచారం ప్రకారం ట్యాంకర్ డ్రైవర్ రైస్ బ్రాన్ రిఫైన్డ్ ఆయిల్‌ను టిన్ డబ్బాలలో నింపి వాటిని ఆటో వాహనంలో నిల్వ చేసినట్లు గుర్తించారు. ట్యాంకర్ వాహనానికి లైసెన్స్ ఉన్నప్పటికీ, ఆటో వాహనానికి సంబంధిత లైసెన్స్ లేదని గుర్తించారు. నమూనాలను పరీక్షల కోసం స్టేట్ ఫుడ్ లాబొరేటరీ, హైదరాబాద్‌కు పంపించారు. లాబొరేటరీ పరీక్షల ఫలితాల్లో ఈ రైస్ బ్రాన్ రిఫైన్డ్ ఆయిల్ కల్తీ అయిందని తేలితే సంబంధితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అధికారులు తెలిపారు. ప్రజలు ఎక్కడైనా ఆహార పదార్థాలలో కల్తీ జరుగుతుందనే అనుమానం వచ్చినట్లయితే వెంటనే సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోదాడ జోనల్ ఫుడ్ కంట్రోలర్ ప్రజలకు సూచించారు.

### కల్తీ వ్యవహారంపై ఫుడ్ సేఫ్టీ అధికారుల వివరణ

కోదాడ పట్టణంలో వంట నూనె కల్తీ వ్యవహారంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు వివరణ ఇశారు. ట్యాంకర్ వాహనంలో ఉన్న నూనె రైస్ బ్రాన్ రిఫైన్డ్ ఆయిల్ అని, దీనిని స్వీట్ ఆయిల్‌గా విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో



సంబంధితులపై చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

### ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వండి

ప్రజలు ఎక్కడైనా ఆహార పదార్థాలలో కల్తీ జరుగుతుందనే అనుమానం వచ్చినట్లయితే వెంటనే సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోదాడ జోనల్ ఫుడ్ కంట్రోలర్ ప్రజలకు సూచించారు.

సూర్యాపేట జిల్లా పరిధిలో ఆహార కల్తీకి సంబంధించిన ఫిర్యాదులు అందజేయడానికి స్థానిక ఫుడ్ సేఫ్టీ అధికారి బి. ప్రభాకర్ (మొబైల్ నం.: +91 91332 91926) ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ఈ నిర్లక్ష్యం టోల్ గేట్ సిబ్బందిదా..?

### లేక ఆర్ ఎండ్ బి అదికారులదా?.. ప్రజల ప్రాణాలకు భద్రత లేదా?

వేములపల్లి, మార్చి 14(ప్రజా జ్యోతి): వేములపల్లి మండలం మాడుగుల పల్లి మండలం హైవేకు



ఇరువైపులా టోల్ గేట్ కోన్ లు వారి పరికరాలు హైవేకు ఇరువైపులా వారికి ఇష్టం వచ్చినట్లు పెడుతున్నారు. ఇలా టోల్ గేట్ సిబ్బంది వారు ఇష్టం వచ్చినట్లు పెట్టడంతో వాహనదారులకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు చర్చించుకుంటున్నారు. వారు పని చేసేది ఒక కి. మీ 2 కి. మీ అఇతే వారు పెట్టే కోన్ లు మాత్రం సుమారు 5 నుంచి 6 కిమీ ఉంటున్నాఇ ఆ ప్రదేశంలో పని జరగదు వాళ సిబంది ఉండరు. ఇలా 5 నుంచి 6 కి. మీ కోన్ లు వారికి ఇష్టం



వచ్చినట్లు పెట్టడంతో వాహన దారులు ఇబ్బందులకు గురి అఇ ఆక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది.కనీసం ఆక్సిండెంట్ జరిగే రోడ్ యూ టర్న్‌ల దగ్గర కూడా కనీస జాగ్రత్తలు పాటించడం లేదని వాహనదారులు వాపోతున్నారు. వేములపల్లి మండలం శెట్టిపాలెం క్రాస్ రోడ్డు దగ్గర ఎటువంటి జాగ్రత్తలు లేకుండా టోల్ గేట్ సిబ్బంది వ్యవహరించడంతో వాహనదారులు. పాదదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇలాంటి వార్తలు ఎన్ని వచ్చినా టోల్గేట్ యాజమాన్యం కానీ ఆర్ అండ్ బీ అదికారులు కానీ ఏమాత్రం స్పందన లేదు ప్రజల ప్రాణాలు అంటే అంత నిర్లక్ష్యం గా వ్యవహరించటం సమంజసం కాదని ఇంతకు ముందే చాలా మంది ఆక్సిడెంట్లు జరిగాఇ అఇనా ఏమాత్రం జాగ్రతలు తీసుకోవడం లేదు. ఇకనైన యు టర్న్ ల దగ్గర తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రజల ప్రాణాలు కాపాడిన వాళ్ళు అవుతారని వాహనదారుల విన్నవించుకుంటున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు టోల్గేట్ యాజమాన్యం తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని వాహన దారుల డిమాండ్ చేస్తున్నారు.

## ఉచిత కంటి శాస్త్ర చికిత్స మెగా శిబిరాన్ని విజయవంతం చేయాలి

### – సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు

అనంతగిరి మార్చి 14 ( ప్రజాజ్యోతి): మండల పరిధిలో గల వాయిలసింగారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ గద్దె రామారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు గద్దె రఘు,గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోషల్ వర్కర్,స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ్ రాజశేఖర్ లయన్స్ క్లబ్ కోదాడ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి శాస్త్ర చికిత్స మెగా శిబిరాన్ని వినియోగించుకోవాలని సర్పంచి నందిగామ శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఉదయం 9 గంటలకు కంటి శాస్త్ర చికిత్స ప్రారంభం అవుతుందని,వాయిలసింగవరం, రత్నవరం,చుట్టుపక్కల తండా పరిసర గ్రామం ప్రజలు ఆధార్ కార్డు వెంట తీసుకుని వచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఉంటుందని వారు తెలిపారు.లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట వైద్యులు పరీక్షించి కంటి పొరలు ఉన్నవారికి,కళ్ళజోడు అవసరమైన వారికి సబ్సిడీ ధర(రూ.250)కు మాత్రమే అందజేస్తారని ఈ అవకాశాన్ని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.



# మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**మెండోరా:మార్చి /14 (ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మెండోరా మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి దేవాలయంలో ఆయన పేరుమీద ప్రత్యేక అర్చనలు జరిపించి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. అనంతరం హనుమాన్ స్వాములకు అరటి పండ్లు పంచారు. ఈ సందర్భంగా దేవాలయం ప్రాంగణంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వేముల ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# లబ్ధిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**కమ్మర్‌పల్లి మార్చ్, 13,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం లోని ఉప్లూర్ గ్రామానికి చెందిన మేడిపల్లి ప్రకాష్ గౌడ్ లబ్దిదారునికి ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి మంజూరైన 72000 చెక్కును శనివారం గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి కృషిచేసిన బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్,,గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ , వార్డు మెంబెర్లు సాదుల్లా ,అజయ్ గౌడ్ ,నాయకులు బద్దం తిరుపతి రెడ్డి , సుంకరి విజయ్ కుమార్, మారుపాక నరేష్,బండి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ సిబ్బందికి అవగాహన





**కమ్మర్‌పల్లి మార్చ్ 13,ప్రజా జ్యోతి.** పూణేలోని టైగర్ రెస్క్యూ టీం, హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్ నుండి వెటర్నరీ డాక్టర్‌తో కలిసి కమ్మర్‌పల్లి రేంజ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో అవగాహన సమావేశం నిర్వహించినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి రవీందర్ తెలిపారు. రిజర్వ్ ఫారెస్ట్ లోపల లేదా వెలుపల టైగర్ మూవ్‌మెంట్ కనిపించినప్పుడు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు, టైగర్ మూవ్‌మెంట్‌ను ఎలా గుర్తించాలి, దాని స్థానాలను గుర్తించడం ద్వారా ట్రాప్ కెమెరాను ఎలా అమర్చాలి, టైగర్‌ను ఎలా ప్రశాంతపరచాలి, ప్రదేశాలను గుర్తించి పగ్ మార్క్‌లను ఎలా గుర్తించాలి మరియు పులి పశువులపై దాడి చేసినప్పుడు లేదా చంపినప్పుడు తీసుకోవలసిన తక్షణ ముందు జాగ్రత్త చర్యలు ఏమిటో వివరించారు. ఇంకా, రెస్క్యూ టీం గత (6) నెలల నుండి దానిపై పనిచేస్తున్నప్పుడు పులి ప్రవర్తన గురించి కూడా వివరించింది. ఇంకా, కమ్మర్‌పల్లిలోని రేంజ్ సిబ్బంది, సిరికొండ, ఇందల్వాయి రేంజ్‌ల సిబ్బంది మరియు బేస్ క్యాంప్ వాచర్లు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారని తెలిపారు.

# లింబూర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బ్యాంగిల్స్ క్షణాల్లోనే అంతా బుడిద!



**దోంగ్లి మండల మార్చి 14 ప్రజాజ్యోతి** దుకాణంలో అగ్నిప్రమాదం చోటు ఘటన కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. యజమానిరాలు పటాన్ హషాన్ బాయి తెలిపిన వివరాల ప్రకారం ఎలక్ట్రిక్ విద్యుత్ స్తంభల వైర్లు ఒక దానికి ఒకటి తలగడం వల్ల ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ జరిగిందని,మంటలు వ్యాపించి దట్టమైన పొగ అలుముకొని దుకాణమంత వ్యాపించడంతో క్షణాల్లోనే షాప్ దగ్ధమైంది. స్థానికులు స్పందించి నీళ్లతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. బ్యాంగిల్ షాపులో ఉన్నటువంటి వస్తువులన్నీ కాలిపోవడంతో రూ. 1,20,000 వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బ్యాంగిల్ షాప్ యజమానిరాలు తెలిపారు, బ్యాంగిల్ షాపు మీదనే ఆధారపడిన బాధితుడు షాప్ కాలిపోవడంతో కన్నీటి పర్యంతమయ్యాడు. యజమాని రాలు రాలని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# నర్సరీలో మొక్కల సంరక్షణకు గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయాలి: సర్పంచ్ అప్పారావు





**బాన్సువాడ ఆర్సి / తిమ్మాపూర్, మార్చ్ 14 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నర్సరీలో మొక్కలను సమర్థంగా సంరక్షించాలని గ్రామపంచాయతీ సర్పంచ్ అప్పారావు సూచించారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో నర్సరీలోని మొక్కలు ఎండకు గురికాకుండా ఉ ఒడేందుకు గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. మొక్కలు ఆరోగ్యంగా పెరిగేలా నీటిపారుదల సక్రమంగా చేయడం, ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించడం, నర్సరీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై సిబ్బందికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నర్సరీలో పెంచుతున్న మొక్కలను సక్రమంగా సంరక్షించడం గ్రామపంచాయతీ బాధ్యతగా ఉందని సర్పంచ్ అప్పారావు తెలిపారు. మొక్కలు బలంగా పెరిగి గ్రామంలో పచ్చదనం పెరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.



# చిన్నమల్లారెడ్డి ఉపాధి హామీ



**కామారెడ్డి రూరల్ మార్చి 14 ప్రజా జ్యోతి** పనులను సందర్శించిన గ్రామ సర్పంచ్ బిమాయిల లక్ష్మి రాజు శనివారం పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనుల పురోగతిని ప్రత్యక్షంగా సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులు సక్రమంగా, నాణ్యతతో కొనసాగాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామంలోని రహదారులు, డ్రైనేజీలు, చెరువుల పునరుద్ధరణ వంటి పనులు ఈ పథకం ద్వారా చేపడుతున్నామని పేర్కొన్నారు. కూలీలకు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పనుల వద్ద భద్రతా ప్రమాణాలు పాటిస్తూ కూలీలు పనిచేయాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి గ్రామానికి మరింత అభివృద్ధి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉ పాధి హామీ కూలీలు, గ్రామ పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికిలోను కావొద్దు: ఎంఈఓ వెంకన్న

– విద్యార్థులు సమయపాలన పాటించాలి



**బాన్సువాడ ఆర్ సి, మార్చ్ 14 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వెంకన్న సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా రావద్దని, కనీసం 10 నిమిషాల ముందుగానే సెంటర్‌కు చేరుకోవాలని సూచించారు. ముందుగా కేంద్రానికి చేరుకుంటే విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధమవుతారని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చే కొంతమంది విద్యార్థులకు మార్గమధ్యంలో బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు కలుగుతాయని చెప్పారు. అలాంటి సందర్భాల్లో మానవత్వంతో ముందుకు వచ్చి, అవసరమైతే వారికి లిఫ్ట్ ఇచ్చి పరీక్ష కేంద్రాలకు చేరేలా సహకరించాలని ప్రజలను కోరారు. విద్యార్థులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించగలరని ఎంఈఓ వెంకన్న తెలిపారు.

# జిసి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 22న మెగా జాబ్ మేళా



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 14. (ప్రజాజ్యోతి)** జిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 22న జరిగే మెగా జాబ్ మేళలో నిరుద్యోగులు 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల యువతి యువకులు పాల్గొని ఆకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పర్శి రాములు కళ్యాణ మండపం అశోక్ నగర్ కాలనీలో జాబ్ మేళా ఇంటర్నేషనల్ కంపెనీస్ వారు జిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో ఉన్న నిరుద్యోగులు యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాకు మీ వద్ద ఉన్న టెన్త్ సర్టిఫికెట్ల నుండి డిప్లొమా ఎంసీఏ ఎంఎస్ వరకు సర్టిఫికెట్లతో హాజరై క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పదిలంగా పదో తరగతి పరీక్షలు రాయండి

– గణిత ఉపాధ్యాయుడు విజయగిరి రామకృష్ణ



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 14. (ప్రజాజ్యోతి)** పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని బాలుర ఉన్నత పాఠశాల చిన్న మల్లారెడ్డికి చెందిన గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు విజయగిరి రామకృష్ణ సూచించారు. పరీక్షలు అనేవి భయపడే విషయం కాకుండా విద్యార్థుల ప్రతిభను నిరూపించుకునే మంచి అవకాశం అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన మనస్సుతో పరీక్షలకు హాజరవ్వాలని, "నేను చదవగలను -- నేను రాయగలను" అనే ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండాలని తెలిపారు. పక్కవారి ప్రిపరేషన్ చూసి ఆందోళన చెందకుండా, తాము చదివిన అంశాలను సక్రమంగా పునరావృతం చేసుకోవాలని సూచించారు. గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలు, మోడల్ పేపర్లను ఎక్కువగా సాధన చేయడం వల్ల పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని, తేలికపాటి ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, రోజుకు కనీసం 6--7 గంటల నిద్ర తీసుకోవడం అవసరమన్నారు. పరీక్షా కేంద్రానికి ముందుగానే చేరుకుని ప్రశ్నాపత్రం అందుకున్న తర్వాత నిబంధనలు పూర్తిగా చదివి, ముందుగా తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలని సూచించారు. ప్రత్యేకంగా గణిత పరీక్షలో ప్రశ్న ఏ భావనకు సంబంధించినదో అర్థం చేసుకుని సరైన సూత్రాలు ఉపయోగించి సమాధానాలు రాయాలని తెలిపారు. గ్రాఫ్‌లు, నిర్మాణాలు, శ్రేణులు, సాంఖ్యాక శాస్త్రం, త్రికోణమితి, సమితులు, సంభావ్యత వంటి అంశాలపై ఎక్కువగా సాధన చేయాలని సూచించారు. సమాధానాలను స్పష్టంగా, అందంగా రాయడంతో పాటు అవసరమైన చోట రేఖాచిత్రాలను పెన్సిల్‌తో గీయాలని చెప్పారు. పరీక్ష ముగిసిన తర్వాత బయటకు వచ్చాక ముగిసిన పరీక్ష గురించి చర్చించకుండా తదుపరి పరీక్షపై దృష్టి పెట్టాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివి, ఇష్టపడి పరీక్షలు రాస్తే విజయం తప్పకుండా సాధ్యమని పేర్కొంటూ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.



# హాస కొత్తూరు పంచాయతీ సిబ్బందికి సన్మానం






**కమ్మర్‌పల్లి మార్చ్ 13,ప్రజా జ్యోతి** 99 రోజుల ప్రణాళిక లో భాగంగాకమ్మర్ పల్లి మండలం హాస కొత్తూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల కు కిట్లను పంపిణీ చేసి సన్మాన కార్యక్రమం ను నిర్వహించిన ట్లు సర్పంచ్ రేవతి గంగా రెడ్డీ తెలిపారు. కార్యక్రమములో ఉప సర్పంచ్ శ్రీ ఏనుగు మనోహర్, పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్ వార్డ్ సభ్యులు జుంబరత్ అశోక్ , రాధారపు గంగాధర్,కనక నర్సయ్య,కుందేటి శ్రీనివాస్ పసుల గంగు, కల్లెడ రాణి, కల్లెడ కాశవ్వా లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఉప్లూర్ గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్





**కమ్మర్ పల్లి మార్చ్ 13,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో ఉదయం ఉపాధి పనులను సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ పరిశీలించారు,ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడుతూ సమయ పాలన పాటించి నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని తెలిపారు,ఎండలు ఎక్కువ ఉండటంతో కార్మికులకు భద్రత రక్షణ కోసం మంచి నీరు ,గ్లూకోస్ పౌడర్, నీడ కోసం టెంట్ అందుబాటులో ఉంచాలని,పనిచేసిన డబ్బులు కూడా సకాలంలో చెల్లించాలని ఉపాధి హామీ అధికారులకు తెలిపారు..ఈ కార్యక్రమంలో మెట్లు ,ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# తొలి రోజు ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

**కమ్మర్ పల్లి మార్చ్ 13,ప్రజా జ్యోతి.** పదవ తరగతి పరీక్షలు తొలి రోజు తెలుగు పరీక్ష నిర్వహించడం జరిగిందని మండలవిద్య అధికారి ఆంధ్రయ్య తెలిపారు. మండలం లోని 4 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. మొత్తం 478 మంది విద్యార్థులకు 475 మంది విద్యార్థులు హాజరైనారు 3 విద్యార్థులకు పరీక్షకు మినహాయింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# కొనసాంద్రం పారిశధ్య కార్మికులకు సన్మానం



**కమ్మర్ పల్లి మార్చ్ 14,ప్రజా జ్యోతి.** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కొనసముందర్ గ్రామ పంచాయతీ లో పారిశుద్ధ కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జరాపు రాకేష్. ఉప సర్పంచ్ బలేరావ్ శంకర్. గ్రామ కార్యదర్శి శ్రీనివాస్. వార్డు సభ్యులు కలిపే శేఖర్ పాల్గొన్నారు.

# బీర్కూర్ మండలంలోని నర్సరీలను పరిశీలించిన సిఓ జెడ్పి చందర్ నాయక్



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 14 ప్రజజ్యోతి** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం చందర్ నాయక్, సి ఓ జెడ్పి బీర్కూరు మండలంలో, కుక్కలకు వ్యాక్సిన్ టీకాలు వేశారు అనంతరం నర్సరీని పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రి నీ తనిఖీ చేసి. రైతు నగర్ గ్రామంలో ఇంద్రమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి ఓ జె డ్ పి, ఎంపీడీవో, ఎంపీఓ, మండల సూపర్డెంట్, ఏఈ హౌసింగ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేటలో ప్రశాంతంగా
# ముగిసిన పదో తరగతి పరీక్ష

– 6 మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరు




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పేటలో పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మొత్తం 427 మంది విద్యార్థులకు హాల్‌టికెట్లు జారీ చేయగా, 421 మంది పరీక్షకు హాజరయ్యారు. 6 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.బాలుర ఉన్నత పాఠశాలలో మొత్తం 207 మంది విద్యార్థులు ఉండగా, 202 మంది పరీక్షకు హాజరయ్యారు. 5 మంది గైర్హాజరయ్యారు. జడ్‌పి హెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులకు హాల్‌టికెట్లు జారీ చేయగా, 219 మంది హాజరై పరీక్ష రాశారు. ఒక విద్యార్థిని గైర్హాజరైంది.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఎంఈఓ శేఖర్ తెలిపారు.

## తూప్రాన్‌లో పది పరీక్షలు
# ప్రశాంతంగా ప్రారంభం

– మొదటి రోజే 100% విద్యార్థులు హాజరు, 144 సెక్షన్‌తో పోలీస్ బందోబస్తు



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 14:** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఐదు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. గీత హై స్కూల్, సెయింట్ ఆర్నాల్డ్స్ హై స్కూల్, ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, చిల్డ్రన్స్ హై స్కూల్‌లలో పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ పరీక్ష కేంద్రాల్లో మొత్తం 1026 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, మొదటి రోజున అందరూ విద్యార్థులు హాజరై 100 శాతం హాజరు నమోదైనట్లు తూప్రాన్ మండల విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. పరీక్షలు సజావుగా సాగేందుకు ప్రతి కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సెక్షన్ 144 అమలు చేస్తున్నామని తూప్రాన్ ఎస్సై గంగరాజు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు.

# ఎస్ఎస్‌సి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

**రాయికోడ్ మార్చి 14 (ప్రజా జ్యోతి)** మండలంలో శనివారం జరిగిన పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి.మండలంలోని పరీక్షా కేంద్రాలలో మొత్తం 440 మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించగా, అందులో 438 మంది హాజరయ్యారు. 2 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు అని మండల విద్యాధికారి జీ. నర్సిములు ( ఎంఈఓ) తెలిపారు. జడ్.పి.హెచ్.ఎస్ రాయికోడ్ పరీక్షా కేంద్రంలో మొత్తం 203 మంది విద్యార్థులు కేటాయించగా, అందరూ 203 మంది హాజరై పరీక్ష రాశారు. గైర్హాజరు ఎవరూ లేరు.టి ఎస్ ఎం ఎస్ పరీక్షా కేంద్రంలో మొత్తం 237 మంది విద్యార్థులు కేటాయించగా, అందులో 235 మంది హాజరయ్యారు, 2 మంది గైర్హాజరయ్యారు.పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించామని, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసే విధంగా చర్యలు తీసుకున్నామని ఎంఈఓ తెలిపారు.



# కౌడిపల్లిలో నీలం మధు జన్మదిన వేడుకలు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి14** మాజీ సర్పంచ్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. ముదిరాజ్, ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ముదిరాజ్ సంఘం భవనం వద్ద నుంచి ఎన్ఎంఆర్ యువసేన నాయకులు బయలుదేరారు బస్టాండ్ ఆవరణకు చేరుకున్నారు. అనంతరం అక్కడ భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువసేన నాయకులు మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ, సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్న నీలం మధు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మాటూరి శాఖయ్య ఎన్ ఎం ఆర్ యువసేన మండల అధ్యక్షులు పాము శేఖర్ సదాశివ పల్లి సర్పంచ్ వీరయ్య ముదిరాజ్ సంఘం కౌడిపల్లి గ్రామ అధ్యక్షులు మల్లేశం నాయకులు హనుమనుల రాములు పాండు లక్ష్మణ్ దొంతుల దుర్గయ్య రాజు వార్డు సభ్యులు ప్రశాంత్ వివిధ గ్రామాల నుండి వచ్చిన ముదిరాజ్ సంఘం సభ్యులు కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొదటి రోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్ష

పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి విజయ



**హేవెలిఘనపూర్ ప్రజాజ్యోతి** మార్చి 14: శనివారం హవేలీ ఘన్పూర్ మండలం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ పరిశీలిచారు.పదవ తరగతి పరీక్షలపై జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రెగ్యులర్ 11,239 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 11,220 మంది విద్యార్థులు మాత్రమే హాజరు అయ్యారని 19 మంది విద్యార్థులు గై హాజరు. అయ్యారని తెలిపారు. 99.83% గా నమోదు అయిందన్నారు. అలాగే గతంలో పదవ తరగతిలో సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులు 14 మంది పరీక్ష రాయాల్సి ఉ ండగా 09 మంది మాత్రమే హాజరయ్యారని 05 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.64.28 % గా నమోదయింధని అన్నారు.జిల్లాలో 03 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 20 పరీక్షా కేంద్రాలను సందర్శించారని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. విద్యార్థులు ఒక పరీక్షకు మరొక పరీక్షకు మధ్య ఉన్నటువంటి రోజులలో పాఠశాలకు విధిగా హాజరై తదుపరి పరీక్షకు సిద్ధం కావాలని, ఉపాధ్యాయుల సలహాలు పర్యవేక్షణలో ఉత్తమ మార్కుల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ తెలిపారు.

# రిజర్వాయర్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం

– కాలువల భూసేకరణకు రూ.30 కోట్లు కేటాయించాలి
– మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్ధిపేట, మార్చి 14 , (ప్రజాజ్యోతి)** :కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన రిజర్వాయర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికు లేఖ రాశారు. 2020 నుంచి 2023 వరకు ఈ రిజర్వాయర్ల ద్వారా ప్రధాన, డిస్ట్రిబ్యూటరీ కాలువలను పూర్తి చేసి సిద్ధిపేట జిల్లాలో సుమారు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించుకున్నామన్నారు. కాలువల ద్వారా చెరువులు, కుంటలు, వాగులు, చెక్‌డ్యామ్‌లు నింపుతూ నేరుగా ఆయకట్టుకు నీరు అందించడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలలు అయినా కాలువల నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఈ కాలంలో ఒక్క గజం కాలువ కూడా తవ్వలేదని విమర్శించారు. మైనర్, సబ్ మైనర్ కాలువల నిర్మాణానికి భూసేకరణ అవసరమని పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా స్పందన లేదన్నారు.రైతుల ప్రయోజనాల దృష్ట్యా అన్నపూర్ణ కు రూ.15 కోట్లు, రంగనాయకసాగర్ కు రూ.15 కోట్లు భూసేకరణ కోసం వెంటనే కేటాయించాలని కోరారు. ఈ 30 కోట్ల రూపాయలతో భూసేకరణ పూర్తయితే జిల్లాలో మరో లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సాధ్యమవుతుందన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొత్త ఆయకట్టు విస్తరణ నిలిచిపోయిందని, వేలాది మంది రైతులు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారని హరీష్ రావు తెలిపారు. వెంటనే నిధులు మంజూరు చేసి కాలువల నిర్మాణాన్ని ప్రారంభించాలని రైతుల పక్షాన విజ్ఞప్తి చేశారు.

# గ్రామ పాఠశాలలోనే చదువుకోవాలి



**సిద్ధిపేట రూరల్ , మార్చి 14 , (ప్రజాజ్యోతి)** :గ్రామంలోని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని గ్రామ ప్రజలకు పెద్ద లింగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బి. భాస్కర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెద్ద లింగారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భావి భారత పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ రోజు టీచర్లుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందిస్తూ వారికి ఆశీస్సులు తెలిపారు.ఈ సంవత్సరం పాఠశాలలో కొత్తగా 30 మంది విద్యార్థులను చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలతో కలిసి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఏడాది గ్రామంలో వార్షిక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తాను అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బి. భాస్కర్ రెడ్డి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ కోసం నగదు విరాళం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సర్పంచ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ మాధవి, గ్రామ కార్యదర్శి సంధ్యారాణి, రెడ్డి సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, కారోబార్ శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు
# హరీష్ అన్న రంజాన్ కానుకలు పంపిణీ



**సిద్ధిపేట రూరల్ , మార్చి 14 , (ప్రజాజ్యోతి)** :పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని సిద్ధిపేట పట్టణంలోని 29వ వార్డులో పేద ముస్లిం కుటుంబాలకు హరీష్ అన్న రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. సిద్ధిపేట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కంతుల రమేష్ ఈ కానుకలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లింలందరూ ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం ముస్లిం సోదరుల పండుగ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు రంజాన్ కానుకలను అందిస్తూ పేద కుటుంబాలకు తోడుగా నిలుస్తున్నారని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం హరీష్ రావు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ఏ. బాసిత్, సజ్జు ఇమ్రాన్తో పాటు వార్డు నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కిన గోదారి

– ఎమ్మెల్యే హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు



**చిన్నకోదూరు, మార్చి14,(ప్రజా జ్యోతి):**- యాసంగి పంటల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ నీళు అందడంతో మండలంలోని ఎల్లాయిపల్లి, చలకపల్లి గ్రామాల రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎండు ముఖం పడుతున్న పంటలకు సాగునీరు అందడంతో ఇరు గ్రామాల రైతులు మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు కృషి ఫలితమే అంటూ మాజీ సీఎం కేసీఆర్,ఎమ్మెల్యే హరీష్ రావు ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య మాట్లాడుతూ సొరంగ మార్గం ద్వారా వెళ్ళే నీరు వృధాగా పోకుండా తమ పంట పొలాలకు మళ్లించేందుకు ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రత్యేక మోటార్ల ద్వారా రైతుల పొలాలకు నీరు అందించాలని మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశించడంతో అధికారులు పంటలకు నీటిని వదిలారన్నారు. అంతగిరి, రంగనాయక సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంతో ఇక్కడి ప్రాంత రైతులకు సాగునీరు అందటంతో పంటలు సస్యశ్యామలంగా మారాయని, రైతుల జీవితాల్లో మార్పు వచ్చిందన్నారు. ఎప్పటికైనా రైతుల పక్షాన నిలబడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, నాగార్జున్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రామంచ రమేష్ తదితరులున్నారు.

## అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకి
# కనీస వేతనాలు 18000 అమలు చేయాలి

ఏఐటీ సిటీలో ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి



**నారాయణఖేడ్ మార్చి 14 (ప్రజా జ్యోతి)** ఎన్నికల్లో అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనాలు 18 వేల రూపాయలు చెల్లిస్తామని అంగన్వాడి టీచర్లకు మేనిఫెస్టో లో ప్రకటించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వేతనాలను పెంచాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని, ఐసిడిఎస్ కి బడ్జెట్ ని పెంచాలని ప్రీ ప్రైమరీ స్కూల్ ని అంగన్వాడీ టీచర్స్ తో కొనసాగించాలన్నారు. మార్చి 16 నుండి ఒక పూట బడులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించకుంటే రానున్న కాలంలో ఆందోళన కూడా చేపడతామని హెచ్చరించారు.

## ఈ నెల 17న క్రీడా
# పాఠశాల ప్రవేశాల కోసం ఎంపికలు

**సిద్దిపేట రూరల్, మార్చి 14 , (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో ప్రవేశాల కోసం సిద్దిపేట రూరల్ మండల స్థాయి ఎంపికలు ఈ నెల 17వ తేదీన ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కొత్త రాజిరెడ్డి తెలిపారు. ఈ ఎంపికలు కేవీఆర్ఎస్ జెడ్పీహెచ్ఎస్ చింతమడక పాఠశాల మైదానంలో జరుగుతాయన్నారు. ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫారం, బోనఫైడ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, గత సంవత్సరం ప్రోగ్రెస్ రిపోర్ట్, పుట్టిన ధ్రువపత్రం, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు ఐదు, కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ, వర్టికల్ జంప్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, షటిల్ రన్, 800 మీటర్ల పరుగు వంటి క్రీడా అంశాల్లో పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు.మరిన్ని వివరాల కోసం 9440478436, 9704061543 నంబర్లను సంప్రదించవచ్చని మండల విద్యాధికారి తెలిపారు.

# ఘనంగా అలియన్స్ అవార్డు నైట్

– ప్రశంసలు అందుకున్న జిల్లా గవర్నర్ ఈశ్వర్ చరణ్






**సిద్దిపేట రూరల్, మార్చి 14 , (ప్రజాజ్యోతి):** అలియన్స్ సిద్దిపేట జిల్లాకు చెందిన గవర్నర్ ఈశ్వర్ చరణ్ పదవీకాలం ఈ నెల మార్చితో ముగియనున్న సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో విజయోత్సవ సమావేశాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అలియన్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్, మాజీ ప్రెసిడెంట్ బి. తిరుపతి రాజు, వచ్చే ఏడాదికి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన డీబీజీ శాస్త్రి, ఇంటర్నేషనల్ అడ్వైజర్ డా. శ్రీనివాసరావు, సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు గవర్నర్ ఈశ్వర్ చరణ్ తన పదవీకాలంలో అనేక శాశ్వత ప్రాజెక్టులు, పలు సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేశారని ప్రశంసించారు. డీబీజీ శాస్త్రి మాట్లాడుతూ జిల్లాలో నూతన క్లబ్బులు స్థాపించడం ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి సంస్థను మరింత బలోపేతం చేశారని తెలిపారు.ఇంటర్నేషనల్ ఫౌండర్ బి. తిరుపతి రాజు మాట్లాడుతూ సంస్థను ఇతర దేశాలలో కూడా విస్తరించే దిశగా నూతన జిల్లాలు, క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నామని, దేశంలో కూడా సభ్యత్వాన్ని పెంచుతూ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లాకు చెందిన కుకునూర్‌పల్లి గ్రామానికి బాడీ ఫ్రీజర్ సేవా పేటికను అతిథుల సమక్షంలో అందజేశారు. జిల్లాలోని క్లబ్బుల మధ్య బ్యానర్ ప్రెజెంటేషన్ కార్యక్రమం నిర్వహించి ఐదు క్లబ్బులను విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేశారు.అవార్డు నైట్‌లో భాగంగా జిల్లాలో అత్యధిక సేవలు అందించిన సభ్యులు, క్లబ్బులకు ప్రత్యేక అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ఈశ్వర్ చరణ్ దంపతులు, ఇంటర్నేషనల్ చైర్మెన్లు ఆత్మరాములు, వనజ, మాజీ గవర్నర్లు, తెలంగాణ జిల్లాలకు చెందిన ఇంటర్నేషనల్ అధికారులు, మల్టిపుల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులు, క్లబ్ ప్రెసిడెంట్లు, కార్యదర్శులు, కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, మార్చి 14 (ప్రజాజ్యోతి) :** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వారి సతీమణి కొప్పుల ప్రతిమా రెడ్డి కూడా తిరుమలలో శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిగి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం అభివృద్ధి చెందాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## బదిలీపై వెళ్లినఎస్ఐకి వీడ్కోలు

- నూతన ఎస్ఐకి ఘనంగా సన్మానం
- కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ఎం రోహిత్ మహారాజ్





**బషీరాబాద్ మార్చ్ 14 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో విధులు నిర్వహించిన బదిలీపై వెళ్తున్న ఎస్ఐ నుమాన్ అలీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం రోహిత్ మహారాజ్ ఘనంగా వీడ్కోలు పలికారు. అలాగేబషీరాబాద్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీశైలం యాదవ్‌ను శాల్వా కప్పి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో రోహిత్ మహారాజ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. బదిలీపై వెళ్తున్న ఎస్ఐ నుమాన్ అలీ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే నూతన ఎస్సై శ్రీశైలం యాదవ్ ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పవన్ టాకూర్, నరేష్ చౌహన్, నవాంద్గి సర్పంచ్ శ్రీకాంత్, సిద్ధార్థ, రాజన్న, దన్ సింగ్, రాము నాయక్, కాలీద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాగేష్ నాయక్



**శేరిలింగంపల్లి,మార్చ్ 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు కాంటెస్టెడ్ కార్పొరేటర్ డి నగేష్ నాయక్ వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించిన మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ డి.నాగేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ విధానాలను తెలంగాణ ప్రజలకు చేరవేయడానికి నిరంతరం కృషి చేయాలని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాల కోసం మన ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు వారి రాజకీయ జీవితంలో అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగేష్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునందన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన జాతీయ రహదారి పనులు!

- దుమ్ము ధూళితో భరించలేకపోతున్నాం - భారీ వాహనాల రాకపోకలతో ఇళ్లలోకి దుమ్ము
- వంట పాత్రలపై పేరుకు పోతున్న మట్టి! - కొత్లాపూర్ గ్రామ ప్రజల ఆందోళన





**తాండూరు మార్చ్ 14 ప్రజాజ్యోతి :** రాష్ట్ర సరిహద్దు ప్రాంతం వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామంలో కొనసాగుతున్న జాతీయ రహదారి విస్తీర్ణం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. భారీ యంత్రా లతో రోడ్డుతో వేసి మట్టి రోడ్డును మిగిల్చారు. గ్రామానికి సరఫరా చేసే మంచి నీటి పైపులను సైతం పీకేసి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయారు కాంట్రాక్టర్లు. ఓ వైపు పనులు సాగక పోగాప్రజలకు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నా మని స్థానిక గ్రామ ప్రజలు గుర్తుచేస్తున్నారు. రోడ్డు పనుల కోసం తొవ్విన ప్రాంతంలో మట్టి వేయడం మూలంగా రోడ్డులో వాహనాల రాకపోకలతో ఇళ్లలోకి దుమ్ముచేరి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాస ప్రాంతాల్లోకి గాలి ద్వారా చేరిన దుమ్ము వంట పాత్రలపై తినే ఆహారం పాత్రలలో కూడా చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది కాలంగా కొనసాగుతున్న ఈ నిర్లక్ష్యము పనులతో మా ఆరోగ్యాలు దెబ్బతింటాయని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాల మీదికి తెస్తుందని చెప్తున్నారు. ప్రశాంతంగా ఉన్న ఈ పల్లెలో దుమ్ము ధూళి కాలుష్యం అనేక రోగాలకు దారి తీసే ప్రమాదం ఉందని గుర్తు చేస్తున్నారు.అంతే కాకుండా నెల రోజులలో ప్రారంభమయ్యే శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు వేలాదిగా ప్రజలు వస్తారని రోడ్డు ఇలాగే ఉంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని హెచ్చరిస్తున్నారు.

## విద్యార్థులకు అండగా కోలుకుంద సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ







**మోమిన్ పెట్ మార్చి 14 (ప్రజా జ్యోతి) :** పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ఫీజు, కిట్, రవాణా, భోజన సదుపాయం ఏర్పాటు హర్షం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి మరియు కోలుకుంద గ్రామ సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ పదవ తరగతి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించారు. గ్రామానికి చెందిన పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బోర్డు పరీక్షల ఫీజును చెల్లించడంతో పాటు పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్స్ కిట్‌ను అందజేశారు. అదేవిధంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా గ్రామం నుండి మోమిన్‌పేట్ పరీక్షా కేంద్రానికి ప్రత్యేక రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షలు పూర్తయ్యాక విద్యార్థులకు భోజన సదుపాయాన్ని కూడా కల్పించి, విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం తీసుకుంటున్న ఈ చర్యలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ నాగమణి, స్వరూప, బిచప్ప, కాసిం, గ్రామ పెద్దలు కుత్బుద్దీన్, సంగమేశ్వర్, అబ్దుల్, శ్రీనివాస్, రాజు, రషీద్, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవాలి -- జంపన ప్రతాప్







**బోయినపల్లి, మార్చ్ 14. (ప్రజా జ్యోతి):** రంజాన్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని కంటోన్మెంట్ బోర్డు శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో న్యూ బోయినపల్లి పెన్షన్‌లైన్ ఈద్గా వద్ద శనివారం నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులను జంపన ప్రతాప్ స్థానిక ముస్లింలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ పెన్షన్‌లైన్ ఈద్గా వద్ద రంజాన్ సందర్భంగా వేలాది మంది ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు. అందువల్ల అక్కడ తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. అలాగే పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో దాఫెదార్ విజయ్, షకీబ్ హుస్సేన్, చోటు, షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

## రసూల్‌పుర్ జామా మజీద్ వద్ద ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా పంపిణీ - ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు







**బోయిన్‌పల్లి, మార్చి 14 (ప్రజాజ్యోతి) :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫాను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం రసూల్‌పుర్ జామా మజీద్ ప్రాంతంలోని ముస్లిం సోదర సోదరీమణులకు పంపిణీ చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో అమలు చేస్తున్న ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంతోషమే ప్రభుత్వ ధ్యేయమని, అందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్, రఫిక్, గఫార్, అయూబ్, మజీబ్, ఆంజనేయులు, యూసఫ్ భాను, మల్లేష్, బాలరాజు, స్వాతి, జహంగీర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో మొదటిరోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

- 491 మంది విద్యార్థులు హాజరు
- నలుగురు విద్యార్థి గైర్హాజరు
- ఎంఈఓ దూసరాములు



**బషీరాబాద్ మార్చి 14 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి మొత్తం 495 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 491 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్ల. ఎంఈఓ దూసరాములు ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో ముగ్గురు విద్యార్థులు, జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాలలో ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బషీరాబాద్ ఎస్ఐ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## కంటోన్మెంట్ వాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయినపల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించనున్న కంటోన్మెంట్ వాణి కార్యక్రమాన్ని మోండా డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పిలుపునిచ్చారు.వెస్ట్ మారేడ్‌పల్లి లోని షెనాయ్ గ్రౌండ్స్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని విభాగాల రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పాల్గొంటున్నారని చెప్పారు.ప్రజలకు తాగునీరు, విద్యుత్, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, డ్రైనేజ్, పార్కులు, ఇంజనీరింగ్, రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీస్ శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నా కార్యక్రమానికి వచ్చి అధికారులకు వినతి పత్రాలు అందజేయవచ్చని ఎమ్మెల్యే సూచించారు. ఇలా చేయడం ద్వారా సమస్యల పరిష్కారం సులభంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.అందువల్ల మోండా డివిజన్ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ కోరారు.



## ఎడ్యుస్మార్ట్ స్కూల్ ఘనంగా ప్రారంభోత్సవం

ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజాజ్యోతి) ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని చిత్రసీమ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎడ్యుస్మార్ట్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్ పాల్గొని స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు మంచి విద్య అందించి, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, కాలనీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న హిందూ సమ్మేళనం



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతంలో ఉన్న సూర్య నగర్ కాలనీ దేవాలయ ప్రాంగణంలో, హిందూ బంధువుల ఐక్యతతో ఈనెల 22 తేదీన జరగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని సూర్యనగర్ బస్తీ హిందూ సమ్మేళన సంచాలన సమితి వారు ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా వారితో ఆత్మీయంగా పలకరించి, ఇంతటి గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు వారిని ప్రత్యేకంగా అభినందించి, వారి కోరిక మేరకు ఈ కార్యక్రమంలో భాగంగా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు.

## ఎల్.బి.నగర్ నుండి హయత్ నగర్ వరకు

# రూ. 950 కోట్లతో డబల్ డెక్కర్ ఫ్లైఓవర్

- రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- మధుయాష్కి గౌడ్, మల్ రెడ్డి రాంరెడ్డి లతో కలిసి హయత్ నగర్ లో రూ.10 కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి14(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు రూ. 950 కోట్ల రూపాయల వ్యయంతో డబల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టనున్నామని, త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించనుందని రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం హయత్ నగర్ లోని సాయిబాబా గుడి చౌరస్తా నుంచి జి స్కూల్ వరకు రూ.10 కోట్లతో చేపట్టనున్న పాత నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్,రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా హయత్ నగర్ లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ మెట్రో రైల్ తో కూడిన డబల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం కేంద్ర మంత్రివర్యులు గడ్కరీ ని పలుమార్లు కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.200 కోట్లను ముందస్తుగా చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు.త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ఢిల్లీకి వెళ్లి మెట్రో తో డబుల్ డెక్కర్ రోడ్డును మంజూరు చేయించుకొని వస్తామని తెలిపారు. రెండు నెలల్లో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు.రోడ్ల విస్తరణ కోసం ఆర్ అండ్ బి తరపున ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లోనే రూ. 400 కోట్ల నిధులను మంజూరు చేశామని పేర్కొన్నారు.కోహెడ ఫ్రూట్ మార్కెట్ రోడ్డు, ఇంజాపూర్ రోడ్డు తదితర రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి విస్తరణను కూడా ఎంపీగా ఉన్నప్పటి నుంచి పోరాడి మంజూరు చేయించానని పేర్కొన్నారు.ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని,అంతేకాకుండా రూ.10 వేల కోట్లతో విజయవాడ వరకు సర్వీస్ రోడ్ల ను కూడా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం, ఉచిత బస్సు,ఉచిత కరెంటు,రేషన్ కార్డుల పంపిణీ తదితర సంక్షేమ పథకాలతో పేదల ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు.కాలుష్యం బారిన పడిన మూసీని పునరుజ్జీవం చేపట్టడం ఆవశ్యకమని,ఇల్లు కోల్పోయే వారికి ఎక్కడికక్కడ పునరావాసం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బస్సు చార్జీలు కూడా లేని ఆ పార్టీ నాయకులు అవినీతితో వేలకోట్ల ఎదిగారని విమర్శించారు.ఉమ్మడి ఏపీలో నిధులన్నీ ఆంధ్రాకే తరలించే వారన్నారు. తెలంగాణ కోసం మధు యాష్కి,తాను సోనియాగాంధీకి వివరించి ఒప్పించామన్నారు. తెలంగాణ ఉద్యమంలో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డిని సైతం ఎదిరించి రాష్ట్ర ఏర్పాటు కోసం మధుయాష్కి పోరాడారని మంత్రి వెంకట రెడ్డి గుర్తు చేశారు. అనంతరం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు డబల్ డెక్కర్ రోడ్డు ఏర్పాటు కోసం మంత్రి వెంకట్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని,కేంద్రమంత్రి గడ్కరి తో వ్యక్తిగత అనుబంధంతో రోడ్డు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు.హయత్ నగర్ వద్ద పాత హైవే తో పాటు బాతుల చెరువు నుంచి ఇంజాపూర్ వైపు కూడా రోడ్డును విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. మూసీ పునర్జీవం పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణను తిప్పికొట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.మూసీ పరివాహ ప్రాంతంలో గృహపకరణాలు, ఆభరణాలు పాడవుతున్న తీరు చూస్తుంటే కాలుష్య తీవ్రత ఎంత ఉందో తెలుస్తుందన్నారు. గతంలో మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి అభివృద్ధి చేశాడని,ఎన్ని నిధులు తీసుకొచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా పనిచేసిన ఎల్బీనగర్ పై ప్రత్యేక అభిమానం ఉందని,అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు.కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ ఉద్యమంలో తన పదవిని సైతం లెక్కచేయకుండా పోరాడారని ఈ సందర్భంగా గుర్తు




చేశారు.అనంతరం రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు డబల్ డెక్కర్ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ట్రాఫిక్ సమస్య ఎంతో తీరుతుందని పేర్కొన్నారు. పాత హైవేను జి స్కూల్ వరకే కాకుండా రేడియో స్టేషన్ వరకు విస్తరించాలని మంత్రి ని కోరారు.రోడ్డు విస్తరణ సందర్భంగా ఇల్లు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలని, టిడిఆర్ ఇవ్వాలని కోరారు.ఎల్బీనగర్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంత్రి వెంకట్ రెడ్డి వందల కోట్ల నిధులను కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కాగా రైల్వే స్టేషన్ వరకు రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ ఈఎన్సీ మోహన్ నాయక్,నేషనల్ హైవే సీఈ ధర్మా రెడ్డి,హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగొని రవీందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కళ్లెం సుజాత రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ల అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,దేవాలయ కమిటీల డైరెక్టర్లు, సేవాదళ్,మహిళా నాయకురాళు,,యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, ఎస్సీ ఎస్టీ, బీసీ,మైనారిటీ, తదితర విభాగాల ప్రతినిధులు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# కొండగట్టుకు చేరిన బండి సంజయ్

- 'అంజన్న ఆశీర్వాద యాత్ర' ముగింపు
- 40 కిలోమీటర్ల బండి పాదయాత్ర
- మహాశక్తి ఆలయం వద్ద ప్రారంభం
- విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాద యాత్ర
- బూట్లు లేకుండా సాక్సులతో బండి సంజయ్ నడక

కరీంనగర్ బ్యూరో,మార్చి 14( ప్రజాజ్యోతి ) కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేపట్టిన "అంజన్న ఆశీర్వాద యాత్ర" శనివారం దిగ్విజయంగా ముగిసింది. కరీంనగర్ నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు సుమారు 40 కిలోమీటర్ల మేర పాదయాత్రను 11 గంటల్లో పూర్తి చేసి ఆలయానికి చేరుకున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే తన పార్లమెంట్ పరిధిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టుకు కాలినడకన వెళ్లి మొక్కులు చెల్లిస్తానని ఇచ్చిన మాటను బండి సంజయ్ నిలబెట్టుకున్నారు. సుమారు 40 డిగ్రీల మండుటెండను లెక్కచేయకుండా మధ్యలో చిన్న అవాంతరాలు ఎదురైనా పాదయాత్రను కొనసాగించి ఆలయ సన్నిధికి చేరుకున్నారు.యాత్రలో బీజేపీకి చెందిన సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఉప సర్పంచులు, డిప్యూటీ మేయర్, మేయర్‌తో పాటు వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న అనంతరం బీజేపీ ప్రజాప్రతినిధులతో కలిసి అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

మహాశక్తి ఆలయం వద్ద ప్రారంభం

శుక్రవారం రాత్రి ఢిల్లీ నుండి కరీంనగర్‌కు చేరుకున్న బండి సంజయ్ శనివారం ఉదయం 7 గంటలకు మహాశక్తి ఆలయం వద్ద పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుండి 108 మంది బీజేపీ సర్పంచులు, సుమారు 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వేలాది



మంది కార్యకర్తలతో కలిసి కాలినడకన బయలుదేరారు. బూట్లు లేకుండా సాక్సులతోనే పాదయాత్ర ఆధ్యాత్మిక యాత్రగా చేపట్టినందున బండి సంజయ్ పాదయాత్రలో బూట్లు ధరించలేదు. కేవలం సాక్సులతోనే మండుటెండలో తారు రోడ్డుపై దాదాపు 40 కిలోమీటర్ల మేర నడవడం యాత్రలో పాల్గొన్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా యాత్ర అదే రోజు పదో తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు, పాదయాత్ర నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. హైవేపై ఒకవైపు మాత్రమే క్రమశిక్షణతో పాదయాత్ర కొనసాగించడంతో విద్యార్థులు, వాహనదారులకు ఇబ్బంది కలగలేదు. కోన్‌రావుపేటలో తేనెటీగల కలకలం రామడుగు మండలం కోన్‌రావుపేట



సమీపంలో డ్రోన్ చెట్టుపై ఉన్న తేనెతుట్టెను తాకడంతో తేనెటీగలు బయటకు వచ్చాయి. దీంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. తేనెటీగల దాడిలో ముగ్గురు కార్పొరేటర్లు సహా మరో ముగ్గురు కార్యకర్తలు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ సమయంలో బండి సంజయ్ రోడ్డు పక్కన కొద్దిసేపు విశ్రాంతి తీసుకోగా వైద్యులు రొటీన్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పాదయాత్రను తిరిగి ప్రారంభించారు.గంగాధరలో భోజన విరామం కోన్‌రావుపేట నుండి బయలుదేరిన యాత్ర కురిక్యాల మీదుగా మధ్యాహ్నం గంగాధర మండల కేంద్రానికి చేరుకుంది. అక్కడ స్థానిక ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తలకు భోజన ఏర్పాట్లు చేశారు. బండి సంజయ్ కూడా అక్కడే ఒక కార్యకర్త ఇంట్లో భోజనం చేసి కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. సాయంత్రం తిరిగి పాదయాత్ర ప్రారంభించి వెంకటాయపల్లి, పూడూరు మీదుగా కొండగట్టుకు చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కరీంనగర్ నుండి కొండగట్టు వరకు దారి పొడవునా బీజేపీ శ్రేణులు ఫ్లెక్సీలు, మంగళహారతులు, పూల వర్షంతో బండి సంజయ్‌కు స్వాగతం పలికారు. బైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి సహా పలువురు ప్రజాప్రతినిధులు యాత్రలో పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి, మార్చి 14 ( ప్రజాజ్యోతి): చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో





అమ్ముకొని ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలని అన్నారు. ప్రస్తుతం కందులు క్వింటాలకు రు. 8,000 చొప్పున చొప్పదండి సహకార సంఘం ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ద్వారా చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కొనుగోలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చైర్మన్ కొత్తూరు మహేష్ ఉపాధ్యక్షులు మునిగాల రాజేందర్, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, ఉపాధ్యక్షురాలు పెరుమాండ్ల మానస, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్‌రెడ్డి, కొట్టే సునీత, సుజిత్, కునమల్ల రాజశేఖర్, పిట్టల వెంకటేష్, సురేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి , మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ గౌరీ నాగేశ్వర్, సహకార సంఘ కార్యదర్శి తిరుపతిరెడ్డి, సిబ్బంది రమణారెడ్డి,శంబయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్? గులాబీ గూటికి సీనియర్ నేత జీవన్ రెడ్డి!

జగిత్యాల ప్రతినిధి, మార్చి 14 (ప్రజా జ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం నమోదు కాబోతుందా? దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోసిన సీనియర్ నేత, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పబోతున్నారా? అంటే రాజకీయ వర్గాల నుంచి 'అవును' అనే సమాధానమే వినిపిస్తోంది. గత కొంతకాలంగా పార్టీ అధిష్టానం తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయన, తన రాజకీయ భవిష్యత్తు కోసం కారు ఎక్కేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అసంతృప్తికి కారణం అదేనా?



జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి జీవన్ రెడ్డి వర్గంలో అసహనం మొదలైంది. ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని తన వర్గానికి కాకుండా, కొత్తగా వచ్చిన సంజయ్ వర్గానికి కేటాయించడం ఆయనను తీవ్రంగా కలిచివేసింది. "పార్టీలో నా మనుగడ ప్రశ్నార్థకంగా మారింది" అంటూ గతంలోనే ఆయన బహిరంగంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. సొంత పార్టీలోనే పాత, కొత్త నేతల మధ్య సాగుతున్న ఆధిపత్య పోరులో తనకు గుర్తింపు దక్కడం లేదని ఆయన భావిస్తున్నారు.

ముహూర్తం ఖరారు.. ఈ నెల 25నే చేరిక?

తాజా సమాచారం ప్రకారం.. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ అగ్రనేతలతో ఇప్పటికే చర్చలు జరిపారు. ఈ నెల 25వ తేదీన తన ప్రధాన అనుచరులతో కలిసి ఆయన గులాబీ కండువా కప్పుకోనున్నట్లు లీకులు అందుతున్నాయి. జగిత్యాల రాజకీయాల్లో తన పట్టును నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఆయన ఈ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఇది కోలుకోలేని దెబ్బనని చెప్పాలి.

## గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలు పెంచాలి

- మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సరీల్లో పరిశీలన

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి –14 (ప్రజాజ్యోతి ) గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలను నర్సరీల్లో పెంచాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని సాయి నగర్, జే పీ నగర్ లో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా నర్సరీల్లో ఎన్ని రకాలు, ఎన్ని మొక్కలు పెంచుతున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు.నర్సరీ మొత్తం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలోని నర్సరీలో రోడ్ల వెంట, అలాగే ఇతర చోట్ల నాటే మొక్కలతో పాటుగా గృహ వినియోగానికి ఉపయోగపడే మొక్కలు సైతం పెంచాలని సూచించారు.మునగ, పండ్ల, ఇతర రకాల మొక్కలను నర్సరీల్లో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో మొక్కలకు నీటిని పడుతూ సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం మొక్కలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు.పరిశీలనలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆర్డీఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.





## గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, మార్చి 14 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మండల ఉన్నతాధికారుల సమీక్ష సమావేశానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరై రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల వారీగా మంజూరైన ఉపాధి హామీ సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా సంఘ భవనాలను తొందరగా పూర్తి చేయాలని కోరారు. రాబోవు రోజుల్లో కూడా మండలానికి అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మండలంలోని 60 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, మండల కాంగ్రెస్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## నిరుద్యోగ సమస్యకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలే పరిష్కారం

- ఫిల్మీ భవన్‌లో డాక్టర్ బి.ఎన్.రావు ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్య పై సదస్సు

కరీంనగర్ టౌన్ మార్చి 14 (ప్రజా జ్యోతి ) నిరుద్యోగ సమస్యకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు, ముఖ్య పరిష్కారమని తెలంగాణ విఠల్ నేతలు పేర్కొన్నారు. శనివారం రోజున ఫిల్మీ భవన్‌లో డాక్టర్ బి.ఎన్.రావు నిర్వహించిన "నిరుద్యోగ సమస్య, పరిష్కార మార్గాలు" అంశంపై జరిగిన సదస్సులో పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ విఠల్ మాట్లాడుతూ, సహజ వనరులు, మానవ వనరులు సమృద్ధిగా ఉన్న తెలంగాణలో నిరుద్యోగం పెరగడం బాధాకరమని అన్నారు. ఉత్తమ విద్యా విధానం, సమర్థవంతమైన ఉద్యోగ విధానాల ద్వారా యువతకు అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.నిరుద్యోగుల జాతీయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అశోక్



మాట్లాడుతూ, ప్రతి జిల్లా, ప్రతి మండలంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి వివిధ రంగాలలో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం ద్వారా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని సూచించారు. డాక్టర్ బి.ఎన్.రావు మాట్లాడుతూ, విద్యతో ఏ లక్ష్యమైనా సాధ్యమని, నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగార్థులుగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి, గ్రామ నేతలు సరస్వతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు

, సుల్తానాబాద్ మార్చి 14 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్‌లో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన బాలసాని రజిత–కరుణాకర్ దంపతుల కుమార్తె ప్రత్యూష వివాహానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అండగా నిలిచింది. ట్రస్టు ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ పెళ్లి సందర్భంగా బియ్యం పెళ్లి కూతురు ప్రత్యూషకు పెళ్లి చీరను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయం చేయడం తమ ట్రస్టు లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ల వెంకటేష్, బైరగోని ప్రభాకర్, వేముల అనీల్, సేపూరి రవీందర్, మల్లేశం, వేముల కిరణ్, ఆనపురం రమేష్, మంద శ్రీనివాస్, పోచంపల్లి సుజయ్ కుమార్



ఆనపురం సతీష్, ఆనపురం శ్రీనివాస్, సామల తదితరులు పాల్గొన్నారు.

## దప్పులు పంపిణీ చేసిన ఆరెపల్లి ఫౌండేషన్

సుల్తానాబాద్, మార్చి 14:( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలోని 6వ వార్డు సుభాష్ నగర్‌లో స్వర్గీయ ఆరెపల్లి జితేందర్ స్మారకార్థంగా ఆరెపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డప్పులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు, జితేందర్ కుమారులు ఆరెపల్లి రాహుల్ ఆరెపల్లి కిషోర్ కుమార్ డప్పులను పంపిణీ చేశారు.



స్వర్గీయ ఆరెపల్లి జితేందర్ సేవలను స్మరించుకుంటూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు. సమాజంలోని కళాకారులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాతరి స్వామి, న్యాతరి ప్రభాకర్, ఆరెపల్లి సుహాన్ రాజ్, ఆరెపల్లి రాకేష్, చిలుముల లక్ష్మణ్, చిలుముల ప్రదీప్, ఆరెపల్లి కొమురెల్లి, ఎలుకపల్లి రాజమల్లు, కలకోట లక్ష్మణ్, న్యాతరి కన్నీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో ముచ్చటించిన ప్రభుత్వ విప్/సకాలంలో నిరందించారని రైతుల సంతోషం

వేములవాడ,మార్చ్,14:ప్రజాజ్యోతి. సకాలంలో ఎల్లంపల్లి నీరు అందించి తమ పంటపొలాలను అందుకున్నందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో ముచ్చటించారు.ఎల్లంపల్లి నీరు కాలువను బైక్ పై తిరుగుతూ ప్రభుత్వ విప్ పరిశీలించారు. కాలువ దగ్గర ఉన్నా రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ సకాలంలో నిరందించారని కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ



రుద్రంగి కి చేరిన సందర్భంగా శ్రీ గండి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి గోదావరి జలాలకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నాగరం చెరువు ను విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఫిబ్రవరి నెలలోనే ఎల్లంపల్లి నీళ్లు ఇవ్వడానికి ఎంతగానో కృషి చేశామని పంప్ హౌజ్ మరమ్మతుల వల్ల సాంకేతిక లోపం వల్ల నీళ్లు రావడం ఆలస్యం అయిందని అన్నారు.జర్మనీ నుండి పరికరాలు తెప్పించి మరమ్మతులు చేసి నీళ్లను తీసుకువరవడం జరిగిందని అన్నారు. అధికారుల కృషి కూడా ఎంతగానో ఉన్నదని అన్నారు.వైఎస్సార్ హయాంలోనే ఎత్తిపోతల పథకం ద్వారా రుద్రంగి కి గోదావరి నీళ్లు తేవలన్న దృఢ నిచ్చాయంతో పని చేసానని అన్నారు. తను ఎంపిపిగా ఉన్నప్పుడే నాగరం చెరువు పనులు అభివృద్ధి చేసానని గుర్తు చేశారు. రైతుల కోసం నిరంతరం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఆనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ రైతులకు వ్యవసాయానికి మేలు చేసే పథకాలు ప్రాజెక్టులు చేపట్టడాని మళ్ళీ ఇప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో రైతులకు వ్యవసాయానికి ఉపయోగ పడే సంక్షేమ పథకాలు ప్రాజెక్టులు ప్రవేశపెడుతూ రైతులకు అండగా నిలుస్తున్నామని అన్నారు.రైతులు అధైర్య పడవద్దని వ్యవసాయానికి సరిపడా నీరు అందిస్తామని పంప్ హౌజ్ ద్వారా మంగళవారం వరకు రుద్రంగి కి నీళ్లు అందిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో,సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి,అధికారులు, వార్డు మెంబర్లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం

చొప్పదండి, మార్చి 14 (ప్రజాజ్యోతి): "ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక " కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం కమిషనర్ టి. మనోహర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ దవాఖాన వైద్యులు డాక్టర్ సురేందర్, హెల్త్ సూపర్వైజర్ జి.శ్రీదేవి మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఏ.అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎస్. శివాణి, ఏఎన్ఎంలు జి. సమత, సిహెచ్. లక్ష్మి ,ల్యాబ్ టెక్నీషియన్ జి. గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి, మార్చి 14 ( ప్రజాజ్యోతి): చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలని అన్నారు. ప్రస్తుతం కందులు క్వింటాలకు రు. 8,000 చొప్పున చొప్పదండి సహకార సంఘం ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ద్వారా చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కొనుగోలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చైర్మన్ కొత్తూరు మహేష్ ఉపాధ్యక్షులు మునిగాల రాజేందర్, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, ఉపాధ్యక్షురాలు పెరుమాండ్ల మానస, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్‌రెడ్డి, కొట్టే సునీత, సుజిత్, కునమల్ల రాజశేఖర్, పిట్టల వెంకటేష్, సురేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి , మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ గౌరీ నాగేశ్వర్, సహకార సంఘ కార్యదర్శి తిరుపతిరెడ్డి, సిబ్బంది రమణారెడ్డి,శంబయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

## - వినియోగదారులు అపోహలు నమ్మవద్దు - జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి14 :ప్రజాజ్యోతి** జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గ్యాస్ కొరత ఉందన్న వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఐడీఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పౌరసరఫరాలు, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు, వివిధ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎల్పీజీ సేల్స్ అధికారులు, జిల్లాలోని గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీల యజమానులతో గ్యాస్ సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా జరుగుతోందన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు వంటి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట్ల అత్యవసర సేవల కోసం అవసరమైన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 26 గ్యాస్ పంపిణీ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అందులో హెచ్‌పీసీఎల్ -- 14, బీపీసీఎల్ -- 05, ఐఓసీఎల్ -- 07 గ్యాస్ పంపిణీ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 4,69,075 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని వివరించారు. వాటిలో సింగిల్ సిలిండర్



కనెక్షన్లు -- 2,41,175, డబుల్ సిలిండర్ కనెక్షన్లు -- 98,868, దీపం కనెక్షన్లు -- 53,405, సీఎస్ఆర్ కనెక్షన్లు -- 2,465, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) కనెక్షన్లు -- 73,162 ఉన్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ రీఫిల్ బుకింగ్‌కు 45 రోజుల వ్యవధి ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల వ్యవధి అనంతరం మాత్రమే రీఫిల్ బుకింగ్‌కు అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ విషయంపై గ్యాస్ వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు డెలివరీ అథెంటికేషన్ కోడ్ డీఏసి వస్తుందని, ఆ కోడ్‌ను గ్యాస్ డెలివరీ ప్రతినిధికి తెలిపిన తరువాతే గ్యాస్ సిలిండర్ అందజేయబడుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట్ల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గ్యాస్ వినియోగాన్ని పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా హోటళ్లు, కమర్షియల్ సంస్థలు గృహ వినియోగానికి కేటాయించిన సబ్సిడీ సిలిండర్లను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. హోటళ్లు , కమర్షియల్ ప్రాంతాల్లో గ్యాస్ వినియోగం కోసం కమర్షియల్ సిలిండర్లు లేదా ఇతర ప్రత్యామ్నాయ అవకాశాలను వినియోగించేలా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో డిస్ట్రిక్ట్ లెవెల్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్యాస్ సరఫరా ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి గ్యాస్ పంపిణీ కేంద్రం వద్ద అవసరమైతే ఒక విఆర్‌ఓ, ఒక కానిస్టేబుల్‌ను నియమించి గ్యాస్ డెలివరీలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు . డీలర్లు ప్రతిరోజు గ్యాస్ నిల్వలు, బుకింగ్ స్థితి, డెలివరీ వివరాలు వంటి సమాచారాన్ని ప్రభుత్వానికి అందించాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణాను అరికట్టేందుకు, ప్రజలకు పారదర్శకంగా గ్యాస్ సిలిండర్లు అందేలా డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న వ్యాపారాలు చేసే వారికీ అవసరమైన 5కేజీ ల సిలెండర్ లను సప్లై చెయ్యాలన్నారు.ప్రతి వినియోగదారునికి అవసరమైన గ్యాస్ సిలిండర్లు సమయానికి అందేలా డిస్ట్రిబ్యూటర్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూలి గ్యాస్ సరఫరా ప్రక్రియ ప్రజలకు అంతరాయం లేకుండా కొనసాగేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్యాస్ సిలెండర్ల రవాణా సమయం లో జాగ్రత్తలు పాటించాలని, రోజువారీ గ్యాస్ సిలిండర్ల స్టాక్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్యాస్ గోదాముల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. అధికారుల తనిఖీల సమయంలో ఎవరైనా అడ్డంకులు కలిగించినా లేదా దాడులకు ప్రయత్నించినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు గ్యాస్ సరఫరా సంబంధిత ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని, ప్రతి వినియోగదారునికి సమయానికి గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, పౌరసరఫరాల శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామనవమి

## బ్రహ్మోత్సవాలకు మంత్రి వాకిటి శ్రీహరికి ఆహ్వానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , మార్చి 14:** రాబోయే మార్చి 27న భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు, సీతారాముల కల్యాణ మహోత్సవం కార్యక్రమాలకు హాజరుకావాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సేవలు మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధికారులు ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి దేవస్థానం ఈవో దామోదర్, ఆలయ అర్చకుల బృందం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రోచ్చారణలతో మంత్రి వాకిటి శ్రీహరి దంపతులను ఆశీర్వదించారు.దేశవ్యాప్తంగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొనే భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంకు హాజరుకావాలని మంత్రి శ్రీహరిని కోరగా, ఆయన ఆహ్వానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధానార్చకులు శ్రీనివాస రామానుజం, రామాయణ పారాయణకుడు అంతర్వేది కృష్ణమాచార్య, ఏఈఓ భవానీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామనవమి ఏర్పాట్లకు

## సిఎస్ఆర్ సంస్థల సహకారం అవసరం

### - జిల్లా కలెక్టర్ అంకిత్







**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి14 :ప్రజా జ్యోతి** భద్రాచలంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) సంస్థల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయంలో వివిధ సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీసీ, నావా లిమిటెడ్, కేటీపీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సింగరేణి, టీజీ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు గతంలో అందించిన సహకారం, ఈ సంవత్సరం అందించనున్న సహాయంపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాచలంలో జరిగే శ్రీరామ నవమి వేడుకలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నదానం, వసతి, పారిశుధ్యం వంటి అవసరమైన సౌకర్యాలు మెరుగ్గా కల్పించేందుకు సి ఎస్ ఆర్ సంస్థలు తమవంతు సహకారం అందించాలని కోరారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈఓతో సంప్రదించి అవసరమైన ఏర్పాట్ల వివరాలను సేకరించాలని ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) సంజీవరావును ఆదేశించారు. ఆ అవసరాల మేరకు సి ఎస్ ఆర్ సంస్థల సహకారాన్ని సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, వివిధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం



**నేలకొండపల్లి, మార్చి 14 ప్రజా జ్యోతి:** పది పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలం -లోని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల, చెరువుమాధారం ఉన్నత పాఠశాల, నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 425 మందికి 424 మంది హజరయ్యారు. పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి బీ. చలపతిరావు పర్యవేక్షించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాలను డిపార్ట్మెంట్ ఆఫీసర్లు తీసుకెళ్లారు. అర గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి వెళ్లారు.



## పోటీ పరీక్షలకు 'సై' అంటున్న గిరిబిడ్డలు

### - ప్రతిభా పరీక్షలతో విద్యార్థులకు అవగాహన - ఐటిడీఏ పీవో రాహుల్ దూరదృష్టి









**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ,మార్చి 14,ప్రజాజ్యోతి :**సాధారణ పరీక్షలు, పోటీ పరీక్షలు వేర్వేరని గుర్తించిన భద్రాచలం ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గిరిజన విద్యార్థుల్లో పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందించేందుకు వినూత్న చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఆశ్రమ పాఠశాలలు, గిరిజన గురుకులాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి.గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఐటిడీఏ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది. పదో తరగతి నుంచే పోటీ పరీక్షల విధానంపై అవగాహన కల్పించి, ఉన్నత విద్యా అవకాశాల వైపు వారిని దారితీసే లక్ష్యంతో ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 55 ఆశ్రమ పాఠశాలలు, 12 గిరిజన గురుకులాలకు చెందిన 335 మంది పదో తరగతి విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ప్రతిభా పరీక్షలకు హాజరయ్యారు. భద్రాచలం, పాల్వంచ, అంకంపాలెం, బుజ్జిగూడెం, ఖమ్మం ప్రాంతాల్లోని ఐదు కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించారు. మొత్తం 150 మార్కులకు పరీక్ష నిర్వహించగా, ఆరు సబ్జెక్టులకు ప్రతి ఒక్కటికి 25 మార్కులు కేటాయించారు. పరీక్షను పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహించి, ఓఎంఆర్ షీట్లలో బబ్లింగ్ విధానం ద్వారా సమాధానాలు నమోదు చేసేలా రూపకల్పన చేశారు. దీని ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షల పద్ధతిపై ముందుగానే అవగాహన కలుగుతోంది.

**విద్యార్థులకు ఉపయోగపడుతున్న ప్రతిభా పరీక్షలు**

ఐటిడీఏ పీవో రాహుల్ చేపట్టిన ప్రతిభా పరీక్షలు గిరిజన బాలబాలికలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. పదో తరగతి పరీక్షలకు ముందే ఓఎంఆర్ విధానంలో పరీక్షలు నిర్వహించడం వల్ల పోటీ పరీక్షలపై విద్యార్థుల్లో ధైర్యం పెరుగుతోందని చెబుతున్నారు. అదేవిధంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు 'ఉద్దీపకం' పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. తెలుగు భాష, మాతృభాషపై పట్టు సాధించేందుకు వివిధ టాలెంట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. కెరీర్ గైడెన్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు.చదువుతోపాటు క్రీడల్లోనూ గిరిజన విద్యార్థులు రాణించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇంతవరకు పరిచయం లేని కొత్త క్రీడలను కూడా విద్యార్థులకు పరిచయం చేసి, వారి ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నారు.గిరిజన విద్యాలయాల అభివృద్ధికి ఐటిడీఏ ద్వారా నిధులు వెచ్చించి మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నారు. ఈ చర్యల ఫలితంగా గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యా అవకాశాల వైపు అడుగులు వేస్తున్నారు. గిరిజన అభివృద్ధిలో విద్యకు ప్రాధాన్యం ఇస్తూ పీవో రాహుల్ తీసుకుంటున్న చర్యలు గిరిబిడ్డల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయి.

### ఎర్రుపాలెం ఎస్వీ అకాడమీలో

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** స్థానిక ఎస్ వి అకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ పూర్తిచేసుకుని ప్రైమరీ విద్యలో కి ప్రమోట్ అయిన విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్ వి అకాడమీ చైర్మన్ మిరియాల శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసుకుని ప్రైమరీ విద్యలోకి ప్రమోట్ అయిన విద్యార్థులను అభినందిస్తూ వచ్చే విద్యా సంవత్సరం నుండి డిజిటల్ క్లాసులతోపాటుగా కంప్యూటర్ ఎడ్యుకేషన్ భారతీయ సాంప్రదాయ నృత్యాలు భరతనాట్యము కరాటే వంటి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయిలో విద్యను ఈ మారుమూల గ్రామీణ ప్రాంతంలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేషన్ విద్యార్థులతో పాటుగా వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు విద్యార్థులు వివిధ రకాల డాన్సులతో కార్యక్రమాన్ని అలరించారు వీరితో పాటుగా ఎస్వీ అకాడమీ గౌరవ సలహాదారు ఎస్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



### మధిరలో

## గ్లాకోమా అవగాహన ర్యాలీ





**మధిర ప్రజా జ్యోతి మార్చి 14:** ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల సందర్భంగా (మార్చి 8--14) గ్లాకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మధిర పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అంబేద్కర్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ రోడ్ ఫ్లైఓవర్ వరకు జరిగింది.ఈ కార్యక్రమానికి ఏరియా హాస్పిటల్ మధిర సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ మధిర ఆప్తాల్మాలజిస్టు డా. రాజశేఖర్, పిహెచ్‌సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి, సిహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, హెచ్ఈఓ గోవింద్, సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి, లంక కొండయ్య పాల్గొన్నారు.రిటైర్డ్ ఆయుష్ వైద్యులు డా. అనంతయ్య, ఆశా వర్కర్లు మరియు అంగన్‌వాడీ సిబ్బంది కూడా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్లాకోమా కంటి చూపును నెమ్మదిగా దెబ్బతీసే ప్రమాదకర వ్యాధి అని తెలిపారు. ముఖ్యంగా 40 సంవత్సరాల పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు ఏరియా హాస్పిటల్ మధిర సంయుక్తంగా నిర్వహించారు.

## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

మొదటిపేజీ తరువాయి..

ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీతక్క శనివారం కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10



జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బ్జడెట్లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

## హరీష్ రావును కలిసిన శారదాపీఠం ఉత్తరాధికారి

మొదటిపేజీ తరువాయి..

నివాసానికి వచ్చిన స్వామిజీ.. ఆయనకు ఆశీస్సులు అందజేశారు. అనంతరం కోకాపేట నియోపోలిస్‌లోని శ్రీ రాజశ్యామల దేవస్థానంలో ఈ నెల 19 న జరగనున్న ప్రభవ నామ సంవత్సర ఉగాది ఆస్థానం, అలాగే 27న జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు హాజరుకావాల్సిందిగా హరీశ్ రావును స్వామిజీ సాదరంగా ఆహ్వానించారు. శ్రీ రాజశ్యామల అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా హరీశ్ రావు మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

ఫ్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు.

## మంత్రి శశిపంజా ఇంటిపై బిజెపి దాడి

కోల్‌కతా,మార్చి14(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో రాజకీయ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార తృణమూల్ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణతో నగరం యుద్ధక్షేత్రాన్ని తలపించింది. రాష్ట్ర మహిళా మంత్రి శశి పంజా నివాసమే లక్ష్యంగా జరిగిన దాడి ఈ ఉద్రిక్తతలకు కేంద్రబిందువైంది. కోల్‌కతాలోని గిరీష్ పార్క్ సమీపంలో ఉన్న మంత్రి శశి పంజా నివాసంపై శనివారం మధ్యాహ్నం బీజేపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని టీఎంసీ ఆరోపించింది. ప్రధాని మోదీ ర్యాలీకి వెళ్తున్న క్రమంలో నినాదాలు చేస్తూ వచ్చిన కొందరు వ్యక్తులు ఒక్కసారిగా ఇంటిపైకి రాళ్లు, గాజు బాటిళ్లు విసిరారని, బాంబులతో కూడా దాడి చేశారని మంత్రి స్వయంగా ఆరోపించారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన టీఎంసీ కార్యకర్తలపై బీజేపీ గూండాలు విరుచుకుపడ్డారని మంత్రి పేర్కొన్నారు. ఈ ఘర్షణల్లో సుమారు 50 మందికి పైగా తృణమూల్ కార్యకర్తలు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానిక ఆసుపత్రులకు తరలించారు. పరిస్థితిని అదుపు చేసే క్రమంలో కొంతమంది పోలీసులకు కూడా గాయాలైనట్లు సమాచారం.

ఈ ఘటనపై మంత్రి శశి పంజా తీవ్రంగా స్పందించారు. 'బీజేపీ కార్యకర్తలు కాదు, వారు హంతకులు. ముందస్తు ప్రణాళికతోనే రాళ్లు, బాంబులతో నా ఇంటిపై దాడి చేశారు. నన్ను కూడా లోపలికి తోసేయడం వల్ల తృటిలో ప్రాణాపాయం తప్పింది. బెంగాల్‌లో ఇలాంటి అరాచక సంస్కృతి గతంలో ఎన్నడూ లేదు' అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో గిరీష్ పార్క్ ప్రాంతంలో భీతావహ వాతావరణం నెలకొంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి.

# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్లక్ష్యం..

### ఇద్దరిపై సస్పెన్షన్ చర్యలు.. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో వెలుగులోకి లోపాలు

పర్వతగిరి, మార్చి 14 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శనివారం పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లోని తరగతి గదులు, రికార్డు గది, భోజనశాల, వంటగది, స్టోర్ రూమ్‌లు మరియు పరిసరాలను



పరిశీలించారు.
తనిఖీలో తరగతి గదులు, వంటగది అపరిశుభ్రంగా ఉండటం గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆహార పదార్థాల నిల్వ, వంటగది పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యం ప్రదర్శించినందుకు డిప్యూటీ వార్డెన్ సంధ్యారాణి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శారదలను సస్పెండ్ చేయడానికి ప్రతిపాదనలు పంపాలని సంబంధిత డీటీఓను కలెక్టర్ ఆదేశించారు.
అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక అమలులో నిర్లక్ష్యం వహించడం, విద్యార్థుల విద్యా కార్యక్రమాలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంపై పీఓ అపర్ణ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రేవతిలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు అందించే ఔషధాల నిర్వహణలో బాధ్యత వహిస్తున్న నర్సింగ్ సిబ్బందిపై కూడా విధుల్లో అలసత్వం ప్రదర్శించినందుకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసర మైన మందులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ పదవ తరగతి పరీక్షలను బాగా రాయాలని ప్రోత్సహించారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు



విహారయాత్రకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. తదుపరి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించి విద్యార్థులు చేసిన ఫిర్యాదులను అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యా పురోగతికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌లో చేరే యోచనలో జీవన్ రెడ్డి!?



మొదటిపేజీ తరువాయి..

తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. పార్టీపై ఆయన చాలా కాలంగా అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఆయన తాను పార్టీ మారే ఆలోచనలో ఉన్నానని చెబుతున్నారు. ఈ క్రమంలో జీవన్ రెడ్డి ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ నెల 20వ తేదీ తర్వాత ఆయన హైదరాబాద్‌లో కేసీఆర్‌ను కలిసి, గులాబీ కండువా కప్పుకునే అవకాశం ఉంది. ఇప్పటికే జగిత్యాలలోని తన అనుచరులతో, కీలక నేతలతో ఆయన వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ మార్పుపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ పూర్తి చేశారని, మెజారిటీ అనుచరులు ఆయన నిర్ణయానికి మద్దతు తెలిపారని సమాచారం.జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత పార్టీ వీడకుండా ఉండేందుకు కాంగ్రెస్ అధిష్టానం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ, సంజయ్ కుమార్ విషయంలో తనకు జరిగిన అన్యాయాన్ని ఆయన గట్టిగా ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడితే, ప్రత్యర్థిని తెచ్చి నెత్తిన కూర్చోబెట్టడం ఏమిటి అని ఆయన తన సన్నిహితుల వద్ద వాపోయినట్లు సమాచారం. ఈ పరిణామా కారాణం ఆయన వెనక్కి తగ్గే సూచనలు కనిపించడం లేదని చెబుతున్నారు. ఒకవేళ జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరితే, జగిత్యాల నియోజకవర్గంలో సమీకరణాలు పూర్తిగా మారిపోతాయి. కాంగ్రెస్ కేడర్‌లో చీలక రావడం ఖాయం. అటు బీఆర్ఎస్‌కు ఈ సీనియర్ నేత రాక పెద్ద బలాన్ని ఇస్తుందని ఆ పార్టీ భావిస్తోంది. పార్టీ మారే అంశంపై జీవన్ రెడ్డి నుంచి త్వరలోనే ఒక అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.
కాంగ్రెస్ పార్టీతో తాటిపర్తి జీవన్ రెడ్డికి దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా విడదీయలేని అనుబంధం ఉంది. 1980వ దశకంలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, జగిత్యాల నియోజకవర్గం నుండి ఆరుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి ఆ ప్రాంతంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రోడ్లు, భవనాల శాఖ వంటి కీలక మంత్రి పదవులను నిర్వహించిన జీవన్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అత్యంత సన్నిహితుడిగా ఉండేవారు. ఓటమి ఎదురైనప్పుడు కూడా పార్టీని వీడకుండా విధేయుడిగా ఉన్న ఆయన తెలంగాణ ఉద్యమం తర్వాత వెనుకబడిపోయారు. వరుసగా ఓడిపోతూ వస్తున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసినా ఓడిపోయారు.

## ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

మొదటిపేజీ తరువాయి..

విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ సాగుచేయాలన్నారు. రైతులు క్రాప్ డైవర్షన్ వైపు మారాలని లేకపోతే రైతులకు నష్టం జరుగుతుందన్నారు . సిద్దిపేట జిల్లా నర్మేటట్టలో మార్చి 22న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నంతో కలిసి సందర్శించారు.
ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి తుమ్మల.. 'తెలంగాణకు సిద్దిపేట కేంద్రంగా ఉంటుంది అందుకే ఇక్కడ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మొదలు పెట్టాం. ఇక్కడ రూ. 40 కోట్లతో రిఫైరీ ఆయిల్ యూనిట్ కూడా ప్రారంభిస్తాం. రైతులు పండించిన వేస్టేజ్ గెలలతో విద్యుత్ తయారు చేస్తాం. కేంద్రం వరి ధాన్యం కొనబోమని చెబుతోంది.రబీలో కూడా అత్యధికంగా మనమే వరి పండిస్తున్నాం. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో ఎక్కువ సాగు చేస్తున్నారు. నా వరి పొలంలో కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్నా. ఇక్కడ ఉన్న బాలకృష్ణ దళిత రైతు ధైర్యంతో ఆయిల్ పామ్ సాగు చేసి లాభాలు పొందుతున్నారు. ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి... సాగు కావాల్సిన అన్ని సబ్సిడీ ప్రభుత్వం మీకు ఇస్తుంది. నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రూ. 12 వేలకు టన్ను ఉంటే... కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే ఇప్పుడు రూ.21 వేలకు టన్ను చేశాం. రైతులను కష్టాల నుంచి తప్పించాలన్న.. గ్రామాలు పచ్చగా ఉండాలన్నా హార్టికల్చర్ క్రాప్స్ వేయాలి. నేను నా సొంత పొలంలో వక్క సాగు చేస్తున్న... ఆయిల్ పామ్ సాగులో ఇంటర్ క్రాప్ పంటలకు కూడా సబ్సిడీ ఇస్తాం. 30 జిల్లాలో పామ్ ఆయిల్ ఎ÷-లాంటేషన్ జరుగుతుంది .
రైతులకు ఎలాంటి ఇబ్బంది లేని పంట పామ్ ఆయిల్ . తెలంగాణలోని అన్ని జిల్లాల రైతులను ఇక్కడికి పిలుస్తాం. వారికి కావాల్సిన స్టాల్స్ అన్ని పెడతాం' అని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ... మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది..
అక్కడ అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ పామ్ ఆయిల్ తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నాం. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్నా అని పొన్నం అన్నారు.

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

గౌహతి,మార్చి14(ప్రజాజ్యోతి): మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో



ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

## అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు

మొదటిపేజీ తరువాయి..

సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13న తెలంగాణ విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు 335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ కంటే ఎక్కువ. ఉష్ణోగ్రతలు పెరగడం , వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం, గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి. రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం. సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్ ,సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.

## 17న రవాణాశాఖ మొబిలిటీ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి..

మార్చి 17న హైదరాబాద్‌లోని ప్రముఖ హోటల్‌లో 2వ నేషనల్ మొబిలిటీ సమ్మిట్ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో రవాణా రంగం, స్మార్ట్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహనాలు, నగర రవాణా అభివృద్ధి వంటి అంశాలపై చర్చించేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఎలేట్స్ టెక్నోమీడియా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తెలంగాణ రవాణా శాఖ ముఖ్య భాగస్వామిగా ఉందని పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967